ANDHRA JYOTI, VIJAYAWADA Regd. No. B.B.37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 196

విజయవాడ, జనవరి 18, 1975 శనివారం

4 పేజీలు
25 పైసలు

గిప్టు కూపన్ల డ్రా

మా కాకాదార్లకు, శ్రేయోభిలాషులకు మా వ్యాపార సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసికొన్న సందర్భమున ప్రకటించిన గిప్టు కూపన్లు 25 ఎన్నికచేసే విధి తం. ఇవ్వబడిన గిప్టు కూపన్లు 19-1-75 ఆదివారం సాయంత్రం నాల్గు గంటలకు శ్రీ క్షీరరామలింగేశ్వరస్వామి ఆలయంలో, పెద్దల సమక్షంలో డ్రా తియ్యబడును గాన విచ్చేయు ప్రార్థన.

బండారు వెంకట్రాజుగుప్త,
పాలకొల్లు

ఇమీస్ ఇమిటా టేబ్

జీర్ణ శక్తిని, ఆకలిని కలిగించు రసాయనాల బలమును కలిగించును. రక్త వృద్ధిని చేయు.

అన్ని మందుషాపులలో దొరకును. 220 మి.లీ. సీసా రు.7-50

ఇండియన్ మెడిసిన్ ఇండస్ట్రీస్,
దూబగుంట నివాస్ — విజయవాడ-2.

రేపు కార్మిక నాయకులతో బొంబాయిలో కేంద్ర మంత్రి శ్రీ త్రిపాఠీ నేడే చర్చలు?

ప్రధాన రేవులలో 46 నౌకలు అత్యవసరమైన సరకులను విడుదల చేయలేని స్థితి

న్యూఢిల్లీ, జనవరి 17— రేవు కార్మికుల సమ్మె పరిణామాలు నేడు ఆందోళన ప్రారంభమైన రెండవ రోజున, పెద్ద నౌకాశ్రయాలలో 46 నౌకలు అత్యవసరమైన సరకులను దింపలేకపోయినాయి. అయితే నౌకారవాణా మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి రేపు బొంబాయి మ్యాసన్ని సందర్శించగా ఈ సమస్యకు పరిష్కారం లభించగలదని కొత్తగా ఆశ కల్గుతున్నది.

శ్రీ త్రిపాఠీ రేపు బొంబాయిలో ఒక గోష్ఠిని ప్రారంభించడానికి వెడుతున్నారు. మంత్రిగా సమాధానానికి కార్మిక నాయకులు కోరకపోయినా పరిష్కారం కోసమై మంత్రి శ్రీ త్రిపాఠి ఈ వర్తమానను అవకాశంగా తీసుకొంటారు.

రేవు రక్షణ నిబంధనలను అమలు పర్చుతున్నట్లు సమ్మెను నిషేధించినట్లు ప్రభుత్వం ప్రకటించినా, కైట్పేల సమ్మెలోవలె ఈ ఆందోళనలో వాయుదలను ఎవరిని అరెస్టు చేయలేదు.

"పరిష్కారానికి ఇంకా అవకాశాలు వున్నాయని. జనవరి 16వ తేదీ రాత్రి జరిగిన చర్చలలో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల ప్రాతిపదికపై సమస్య పరిష్కారానికి కార్మిక నాయకులలో సమాలోచనలకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదని నేడు ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

బొంబాయి రేవులో అత్యవసర పరిస్థితి

బొంబాయి, జనవరి 17- సమ్మె ప్రారంభమైన నేటి రెండవ రోజున దేశంలో అత్యంత ప్రధానమైన బొంబాయి రేవులో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

కలకత్తాలో విధులకు ప్రాంతీయ సైన్యం

కలకత్తా జనవరి 17— రేవు డాక్ కార్మికుల విరవధిక సమ్మె కారణంగా నేడు రెండవ రోజున కూడా దేశంలోని అన్ని ప్రధానమైన రేవులలో కార్యకలాపాలు నిలిచిపోయి వున్నాయి. కలకత్తా రేవులో విధుల నిర్వహణకు ప్రాంతీయ సైన్యాన్ని అయత్తం చేశారు.

గురువారం అర్ధరాత్రి నుంచి విశాఖపట్నం రేవు కార్మికులు 14 వేల మంది కూడా దేశవ్యాప్త సమ్మెలో చేరారు.

ఇలావుండగా, రేవు రక్షణ నిబంధనల కింద అక్రమమైనదిగా ప్రకటించిన సమ్మెలో పాల్గొనడంవల్ల రేపు బొంబాయి మ్యాసన్ని వందిర్యంగా ఈ సమస్యకు పరిష్కారం లభించగలదని కొత్తగా ఆశ కల్గుతున్నది.

శ్రీ త్రిపాఠీ రేపు బొంబాయిలో ఒక గోష్ఠిని ప్రారంభించడానికి వెడుతున్నారు. మంత్రిగా సమాధానానికి కార్మిక నాయకులు కోరకపోయినా పరిష్కారం కోసమై మంత్రి శ్రీ త్రిపాఠి ఈ వర్తమానను అవకాశంగా తీసుకొంటారు.

రేవు రక్షణ నిబంధనలను అమలు పర్చుతున్నట్లు సమ్మెను నిషేధించినట్లు ప్రభుత్వం ప్రకటించినా, కైట్పేల సమ్మెలోవలె ఈ ఆందోళనలో వాయుదలను ఎవరిని అరెస్టు చేయలేదు.

"పరిష్కారానికి ఇంకా అవకాశాలు వున్నాయని. జనవరి 16వ తేదీ రాత్రి జరిగిన చర్చలలో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల ప్రాతిపదికపై సమస్య పరిష్కారానికి కార్మిక నాయకులలో సమాలోచనలకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదని నేడు ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

బొంబాయి రేవులో అత్యవసర పరిస్థితి

బొంబాయి, జనవరి 17- సమ్మె ప్రారంభమైన నేటి రెండవ రోజున దేశంలో అత్యంత ప్రధానమైన బొంబాయి రేవులో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

కలకత్తాలో విధులకు ప్రాంతీయ సైన్యం

కలకత్తా జనవరి 17— రేవు డాక్ కార్మికుల విరవధిక సమ్మె కారణంగా

లోకం తీరు

"ఈ రేడుపలక, పొడరు డబ్బాలో ఆడటం కష్టంగా వుండిగాని బ్యాటు, కిర్రలు కొనండి!"

దక్షిణ వియత్నాం ఓటమి అనివార్యమా?

సైగాన్, జనవరి 17— కమ్యూనిస్టుల చేతిలో సైగాన్ ఓటమి తప్పని పరిస్థితులు కనబడుతున్నాయి

దక్షిణ వియత్నాంకు అమెరికా పెద్ద ఎత్తున ఆయుధ సహాయం అందజేసే నేపథ్యం దక్షిణ వియత్నాం ప్రభుత్వం ఓటమి తప్పదని భావిస్తున్నారు. ప్రస్తుతంవున్న ఆయుధ సామగ్రి ఎడుతుడాయులకు సరిపోదని కూడా ఆ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

లావోస్‌నుంచి విదేశీ సేనల ఉపసంహరణ

వియంటియన్, జనవరి 17— లావోస్ నుంచి విదేశీ సేనలన్నింటిని ఉపసంహరించుకొనాలని కోరుతూ నిన్న ఇక్కడ ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

విశాఖ రేవు కార్మికుల సమ్మె ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, జనవరి 17— తమ సమస్యలు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని విశాఖపట్నం పోర్టు ట్రస్టులోని రేవు కార్మికులలో అత్యధికసంఖ్యాకులు గత అర్ధరాత్రి 12.00 గంటలనుంచి సమ్మె ప్రారంభించారు.

1974 జనవరినుంచి నెలకు నూరురూపాయల చొప్పున తాత్కాలిక సహాయం అందజేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా రేవు కార్మికులు సమ్మె ప్రారంభించారు. రేవులో నౌకలకు సరకులు ఎత్తే, నౌకల నుంచి సరకులుదించే కార్యక్రమాలకు అంతరాయం కలిగింది.

అయితే ఈ కార్యక్రమాలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు చేసినట్లు పోర్టుట్రస్టు అధికారులు చెప్పారు. హార్బర్‌లో ప్రస్తుతం ఆహార ధాన్యాలు, ఎరువులు తీసికొనివచ్చిన అయిదు నౌకలు వున్నాయి.

రేవులో ఎనిమిది కార్మిక సంఘాలు వున్నాయి. అయితే అన్ని సంఘాలవారు సమ్మె ప్రారంభంలేదు. విశాఖ రేవులో మొత్తం 14 వేల మంది ఉద్యోగులు వున్నారు.

సమ్మెలో పాల్గొనని కార్మికులకు రక్షణ ఇవ్వడానికి రేవు ప్రాంతంలో పెద్ద ఎత్తున సాయుధ పోలీసులను పంపారు.

ఇండియాలో పత్రికా స్వాతంత్ర్యం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వ్యాఖ్య

ధన్‌బాద్, జనవరి 17— ఇండియాలో పత్రికా స్వాతంత్ర్యం పూర్తిగా లేదని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు

బీహార్‌లో పెద్ద ఎత్తున జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ దేశం "ఇందిరా తంత్ర" కింద వున్నదని, "గణతంత్ర" కిందలేదని అన్నారు.

బహుశ ప్రభుత్వం గల దినపత్రికలు ఎడిటర్లు కూడా ప్రభుత్వ విధానాలకు అనుకూలంగా వుండాలని లేకపోతే పత్రికలను మూసివేయవలసి వస్తుందని అన్నారు.

ఈ సందర్భంలో ఢిల్లీలోని ప్రముఖ దినపత్రిక సంపాదకుని విషయం ప్రస్తావించారు.

ఆ సంపాదకుడు సాహసోపేతంగా వున్నందుకు ఉద్యోగంనుంచి వైదొలగవలసి వచ్చిందని అన్నారు.

బొంబాయి రేవులో అత్యవసర పరిస్థితి

బొంబాయి, జనవరి 17- సమ్మె ప్రారంభమైన నేటి రెండవ రోజున దేశంలో అత్యంత ప్రధానమైన బొంబాయి రేవులో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

కలకత్తాలో విధులకు ప్రాంతీయ సైన్యం

కలకత్తా జనవరి 17— రేవు డాక్ కార్మికుల విరవధిక సమ్మె కారణంగా నేడు రెండవ రోజున కూడా దేశంలోని అన్ని ప్రధానమైన రేవులలో కార్యకలాపాలు నిలిచిపోయి వున్నాయి. కలకత్తా రేవులో విధుల నిర్వహణకు ప్రాంతీయ సైన్యాన్ని అయత్తం చేశారు.

గురువారం అర్ధరాత్రి నుంచి విశాఖపట్నం రేవు కార్మికులు 14 వేల మంది కూడా దేశవ్యాప్త సమ్మెలో చేరారు.

ఇలావుండగా, రేవు రక్షణ నిబంధనల కింద అక్రమమైనదిగా ప్రకటించిన సమ్మెలో పాల్గొనడంవల్ల రేపు బొంబాయి మ్యాసన్ని వందిర్యంగా ఈ సమస్యకు పరిష్కారం లభించగలదని కొత్తగా ఆశ కల్గుతున్నది.

శ్రీ త్రిపాఠీ రేపు బొంబాయిలో ఒక గోష్ఠిని ప్రారంభించడానికి వెడుతున్నారు. మంత్రిగా సమాధానానికి కార్మిక నాయకులు కోరకపోయినా పరిష్కారం కోసమై మంత్రి శ్రీ త్రిపాఠి ఈ వర్తమానను అవకాశంగా తీసుకొంటారు.

రేవు రక్షణ నిబంధనలను అమలు పర్చుతున్నట్లు సమ్మెను నిషేధించినట్లు ప్రభుత్వం ప్రకటించినా, కైట్పేల సమ్మెలోవలె ఈ ఆందోళనలో వాయుదలను ఎవరిని అరెస్టు చేయలేదు.

"పరిష్కారానికి ఇంకా అవకాశాలు వున్నాయని. జనవరి 16వ తేదీ రాత్రి జరిగిన చర్చలలో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల ప్రాతిపదికపై సమస్య పరిష్కారానికి కార్మిక నాయకులలో సమాలోచనలకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదని నేడు ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

బొంబాయి రేవులో అత్యవసర పరిస్థితి

బొంబాయి, జనవరి 17- సమ్మె ప్రారంభమైన నేటి రెండవ రోజున దేశంలో అత్యంత ప్రధానమైన బొంబాయి రేవులో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

కలకత్తాలో విధులకు ప్రాంతీయ సైన్యం

కలకత్తా జనవరి 17— రేవు డాక్ కార్మికుల విరవధిక సమ్మె కారణంగా

కాండిలా రేవులో నేడు మూడు నౌకల సరుకు

టువన్నెర్, జనవరి 17— రేవు కార్మికుల సమ్మె కారణంగా హార్బర్‌లో నిలిచిపోయిన ఎనిమిది నౌకలలో మూడింటిని అధికారులు సముద్రంలోకి పంపించగారు. కార్మికులు ఎంతమంది పాల్గొనినదీ ఇంకా ఎరిగివున్నట్లు అధికారులు చెప్పారు. ఈ రేవునుంచి ప్రధానంగా ఇనుము ఖనిజం ఎగుమతి అవుతుంది

కొచ్చిన్ రేవులో నౌకాచరణచే కార్యకలాపాల నిర్వహణ

కొచ్చిన్, జనవరి 17— రేవు కార్మికుల సమ్మె నేడు రెండవ రోజులో ప్రవేశించడంతో, కొచ్చిన్ పోర్టుట్రస్ట్ చైర్మన్ శ్రీ ఎ.కె.కె. నంబియార్ నేటినుంచి అయిదు నెలలవరకు అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

రేవు అధీనంలో వి మూడు నౌకలను విర్వహణ. టాంకర్‌ను ఖాళీచేసే కార్యక్రమాన్ని నౌకాదళం నేడు స్వీకరించింది.

పి.ఎల్.ఓ.ను రద్దు చెయాలట

వాల్టీయుకు ఇజ్రాయెల్ విజ్ఞప్తి

న్యూయార్క్, జనవరి 17— పాలస్తీనా విమోచన సంస్థను రద్దు చేయాలని ఇజ్రాయెల్ నేడు విజ్ఞప్తి చేసింది.

సమితి ప్రధాన కార్యదర్శి వాల్టీయుకు ఇజ్రాయెల్ ప్రతినిధి యూనాన్ మకాపో ఒక లేఖ వ్రాస్తూ ఇలా అన్నారు.

"పాలస్తీనా విమోచన సంస్థ రద్దయ్యేటట్లు చూడడం, హింసావాదాన్ని అది జరుపుతున్న నేరాలను అరికట్టడం శాంతికాముక ప్రపంచపు కర్తవ్యం"

తన అంతర్జాతీయ విధులకు అనుగుణంగా ఈ మేరకు కృషిచేయాలని ఇజ్రాయెల్ సంకల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గత సోమవారంతో ముగిసిన పది రోజులలోను ఇజ్రాయెల్ 61 పాల్గు దుర్కార్యములకు ఒడిగట్టినట్లు భద్రతా సంఘానికి చెబనాన్ ప్రానిస పంపిన లేఖలో పేర్కొన్నారు.

ఇజ్రాయెల్ వద్ద అణ్వస్త్రాలు లేవట

టెల్‌అవీవ్, జనవరి 17— తమ వద్ద అణ్వస్త్రాలు లేవని, తమకు తెలిసినంతవరకు అరబ్ దేశాల వద్ద కూడా అణ్వస్త్రాలు లేవని ఇజ్రాయెల్ సమాచార శాఖ మంత్రి అహరాన్‌యారివ్ నిన్న ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ ఇంటర్వ్యూలో చెప్పారు.

టాంజానియా ప్రధాని శ్రీ రషీది కవావా న్యూఢిల్లీ వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఆయనకు ఉప రాష్ట్రపతి శ్రీ జట్టి, ప్రధాని ఇందిరా గాంధి, విదేశాంగ మంత్రి శ్రీ చవాన్ ప్రభృతులు స్వాగతమిచ్చినప్పటి ఫోటో

కత్తి మందుల నిరోధం

ఢిల్లీ సదస్సులో రాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 17— దేశంలో నకిలీ మందులు, తక్కువ ప్రమాణంగల మందుల బెడద విస్తరణలో ప్రభుత్వానికి పెద్దపరీక్షమే ఎదురైనదని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి అభిప్రాయపడ్డారు. నేడు ఇక్కడ జరిగిన జిల్లా స్థాయి అధికారుల సదస్సులో "నకిలీ మందులు తక్కువ ప్రమాణంగలవి మందులు" అనే అంశంపై సదస్సుకు ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ, దీనిపై పరీక్షమ స్వీయ క్రమశిక్షణతో, సామాజిక బాధ్యతను గుర్తించి వ్యవహరించకపోతే ఈ బెడదను ప్రభుత్వం పూర్తిగా తొలగించలేదని అన్నారు.

సరసమైన ధరకు ప్రజలకు మంచి మందులను అందజేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైనే వుందని, అదే విధంగా కత్తి మందులను తయారు చేసే వారిని కఠినంగా శిక్షించవలసివుందని అన్నారు.

పరీక్ష చేసిన మందులలో 18 శాతం తక్కువ ప్రమాణంగలవి వున్నాయని ఆయన వెల్లడించారు. ఇట్టి మందుల ఉత్పత్తిని అరికట్టడానికి తీవ్ర చర్యలు గైకొనాలని అన్నారు.

కత్తి మందుల వివరణలో ప్రభుత్వానికి ప్రజల తోడ్పాటులని అన్నారు.

ఆహారంలో కత్తి లాగానే మందులలో కత్తి నిరోధానికి చర్యలను సమర్థించాలని సంకల్పించినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ఈ సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినతరువాత మందుల పరిశ్రమ బాగా అభివృద్ధిచెందినదని, ఇందా విస్తరణకు అవకాశం వుందని అన్నారు. సరసమైన ధరకు ప్రజలకు మందులను అందజేయాలని అన్నారు.

బీహార్ ఉద్యమానికి వివిధ రాష్ట్రాలలో మద్దతు

ప్రతిపక్ష నాయకులతో శ్రీ జె. పి. చర్చ

న్యూఢిల్లీ, జనవరి 17— కమ్యూనిస్టేతర ప్రతిపక్ష నాయకులు నిన్న ఇక్కడ శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో చర్చలు జరిపారు.

బీహార్ ఉద్యమాన్ని సమర్థించేందుకు వివిధ రాష్ట్రాలలో కమిటీలను త్వరలో ఏర్పాటుచేయాలని ప్రతిపక్ష నాయకులు నిర్ణయించారు.

ఈ సమావేశానికి లోకదళ్ నాయకులు శ్రీ ఎల్. కె. అద్వాని, శ్రీ ఎస్. జి. సర్దేశ్, శ్రీ ఎస్.ఎన్. మిశ్రా, శ్రీ సురేంద్ర మోహన్, శ్రీమతి మోహిందర్ కౌర్ హాజరయ్యారు. ఈ సమావేశాన్ని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఏర్పాటు చేశారు.

భారతీయ లోక్‌దళ్ ముఖ్య నాయకులు ఢిల్లీలో లేనందున వారు హాజరుకాలేదు.

వచ్చే మార్చి ఆరవ తేదీన పార్లమెంటు ముందు జరిగే ప్రదర్శన గురించి. ప్రధానికి సమర్పించే మెమొరాండం అంశాలను గురించి కూడా ప్రతిపక్ష నాయకులు చర్చించారు.

బీహార్‌లో వేరుగా రిపబ్లిక్ దినోత్సవం

ప్రజలకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఎజ్జపి

పాట్నా, జనవరి 17—బీహార్ ప్రభుత్వం జరిపే రిపబ్లిక్ దినోత్సవాలలో ప్రజలు పాల్గొనరాదని, వేరుగా ప్రజలే తమ ఉత్సవాలను జరుపుకొనాలని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

ఈ ఉత్సవం జరిపే హక్కు ప్రజలదే. బీహార్‌లో నిన్న ప్రభుత్వానికి లేదని. ప్రభుత్వం జరిపే ఉత్సవాన్ని ప్రజలు బహిష్కరించకపోయినప్పటికి ఆ ఉత్సవాలలో పాల్గొనరాదని, వేరుగా ఉత్సవాలను జరుపుకొనాలని కోరారు.

శ్రీ ఖండూభాయ్ దేశాయ్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 17—శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ఈ నెల 22వ తేదీ 12.45 గంటలకు ఇక్కడినుంచి విమానంలో అహమ్మదాబాద్ వెడతారు. ఆయన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బాధ్యతలు ఈ నెల 25వ తేదీలో విడిచిపెడతారు.

చౌ ఎన్-లై ఆరోగ్యం

పీకింగ్, జనవరి 17 — మన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం మెరుగుపడుతున్నట్లు చైనాలో పర్యటిస్తున్న జపాన్ ప్రధాని తనకా చెప్పారు. చైనా ప్రధాని చౌ ఎన్-లై

శ్రీ జయప్రకాశ్ నారాయణ్, ఫిబ్రవరి 7 నుంచి రాష్ట్రంలో మూడు రోజులపాటు పర్యటిస్తారు —వార్త

ఫిబ్రవరి 15న అసెంబ్లీలో కొత్త బడ్జెట్ ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 17— 1975-76 ప్రభుత్వ వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 15న రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి సమర్పిస్తారు.

ఈ నెల 21వ తేదీనుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

ఉభయ సభల సంయుక్త సమావేశంలో గవర్నరు ఉపన్యసిస్తారు.

ఈ నెల 28న అసెంబ్లీకి కొత్త స్పీకర్‌ను ఎన్నుకుంటారు. స్పీకర్ పదవికి నామినేషన్లకు ఆఖరు తేదీ జనవరి 27గా నిర్ణయించారు.

ఆర్థిక మంత్రిగా శ్రీ పి. రంగారెడ్డి నియమితులైనందున స్పీకర్ పదవికి ఖాళీ ఏర్పడింది.

స్పీకర్ పదవికి పార్టి అభ్యర్థిని నిలబెట్టరాదని ఇంకా నిర్ణయించలేదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

జనవరి 28 నుంచి ఫిబ్రవరి 15 వరకు అసెంబ్లీ కొనసాగే కార్యక్రమాలు చూస్తుంటే అయిదు ఆర్డినెన్సుల స్థానే అవసరమైన బిల్లులను ప్రతిపాదిస్తారు.

చైనా వెళ్లే నాగ విద్రోహులతో భద్రతా దళాల సంఘర్షణ

కలకత్తా, జనవరి 17—చైనా వెళుతున్న నాగ విద్రోహులకు, దారి దోపిడీలకు, నేటి ఉదయం పెకొచుంగ్‌కి 12 కి.మీ.దూరంలో సెలాక్ వద్ది తీరంలో సంఘర్షణ జరిగింది.

ఈ సంఘర్షణలో ఒక లెఫ్టినెంటుతో, ఒక సైనికుడు, 17 సంవత్సరాల మరొక యువకుడ్ని భద్రతాదళాలు పట్టుకొన్నాయి. పట్టుబడినవారినుంచి విలువైన ఎత్తాలు దొరికాయి.

సంఘర్షణ తరువాత దాదాపు 40 మంది నాగ విద్రోహులు దట్టమైన అడవుల మధ్య పారిపోయారు.

నాగ విద్రోహులు అన్నిరకాల ఆధునిక ఆయుధాలను వాడారు.

చైనా వెడుతున్న నాగ విద్రోహులలో ఇంతవరకు 28 మందిని పట్టుకొన్నారు సరోకరు మరణించారు.

కాండ్లా రేవునుంచి మూడు నౌకల సరుకు

కాండ్లా, జనవరి 17— రేవు కార్మికుల సమ్మె కారణంగా హార్బర్‌లో నిలిచిపోయిన ఎనిమిది నౌకలలో మూడింటిని అధికారులు సముద్రంలోకి పంపించగారు. కార్మికులు ఎంతమంది పాల్గొనినదీ ఇంకా ఎరిగివున్నట్లు అధికారులు చెప్పారు. ఈ రేవునుంచి ప్రధానంగా ఇనుము ఖనిజం ఎగుమతి అవుతుంది

జంటనగరాల జనాభా ఎంత?

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 17—జంటనగరాల జనాభా 23 లక్షలని సివిల్ సప్లయిల శాఖవద్ద లభించిన అంకెలు తెలుపుతున్నట్లుగా, జనాభాలెక్కల విభాగం 18 లక్షలే అని పేర్కొంటున్నది.

జనాభా లెక్కల ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ జనాభా 17.96 లక్షలని. జంట నగరాల మునిసిపల్ పరిధులలో జనాభా కేవలం 16.07 లక్షలని జనాభా లెక్కల విభాగం అధికారి ఒకరు చెప్పారు.

23 లక్షల జనాభాకు తమ శాఖ ఇటీవల 4.80.000 కార్డులు జారీచేసిందని సివిల్ సప్లయిలశాఖ రైతెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. జంటనగరాలలో ఈ శాఖ ప్రతినెలా 8.000 క్వింటాళ్ల బియ్యం, 2.200 క్వింటాళ్ల పంచదార, 2.200 క్వింటాళ్ల గోధుమ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలియచేశారు.

మొత్తం రాష్ట్రంలో రేషన్ డిపోల ద్వారా 50.000 క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేస్తున్నారు.

జంటనగరాలలో ప్రస్తుతం వున్న 303 రేషన్ డిపోలకు రోడు ప్రభుత్వం ఇటీవల విడిత ఏర్పరచింది. న్యాయమైన సుమారు మూడు దుకాణాలు నెలవారీకి అనుమతి ఇచ్చింది వీరిలో విద్యావంతులైన వట్టభద్రులు, స్త్రీలు, మాజీ సైనికులు, అంగవికలురు వున్నారు.

ప్రాంతీయ జలాలలో విదేశీ మత్స్యనౌకల అక్రమ ప్రవేశం

అధికం కావడంపట్ల అధికారుల ఆందోళన

మద్రాసు, జనవరి 17 — కడచిన నెల రోజులలో అండమాన్, నికోబార్ దీవుల చుట్టుప్రక్కల ప్రాంతాలలో దేశ ప్రాదేశిక జలాలలోకి విదేశీ మత్స్యనౌకలు చొచ్చుకురావడం అధికం అయినట్టు అండమాన్ దీవుల అధికారులు చెప్పారు.

డిసెంబరు నెలలోనే ఇలాంటి అక్రమ ప్రవేశాలు 20 వరకు జరిగినట్లు వారు చెప్పారు.

ఇలా అక్రమంగా ప్రవేశించే కొన్ని నౌకలకు ఆటోమేటిక్ అయుధాలు కూడా అమర్చి వుండడం అధికారులకు ఆందోళన కలిగించింది. ఇలాంటి మూడు నౌకలు ఇటీవల గ్రేట్ నికోబార్‌కు ఉత్తరంగా వున్న చిన్న దీవి కోంబుక్ వద్ద గస్తీ తిరగవలసి కాల్పులు కూడా జరిపినవట.

దేశ ప్రాంతీయ జలాలలో వున్న విలువైన వివిధ రకాల చేపలకోసం విదేశీ నౌకలు ఇలా వస్తుంటాయని పోలీసులు చెప్పారు. అయితే ఈ నౌకలు ఇతర కార్యకలాపాలలో విమగ్నమై వున్నాయేమో వారు చెప్పలేకపోయారు.

ఈ సందర్భంగా అరెస్టుచేసిన విదేశీయులను ప్రభుత్వం చేసే విచారణ అధికారులు ఢిల్లీ పోలీసుల సహాయం కోరారు

1968—1972 మధ్య 00 విదేశీ నౌకలు కనిపించగా, 1973లో 45, 1974లో 40 కనిపించాయి 1973 లో, 1974 లో కూడా తొమ్మిదేసి నౌకలను స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్‌లో ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ యజమాని అరెస్ట్

నాలుగు లక్షలమేరకు ఇనుము, ఉక్కు దుర్వినియోగం ఆరోపణపై

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 17— నాలుగు లక్షల రూపాయల మేరకు విలువచేసే ఇనుము ఉక్కు దుర్వినియోగం చేసినందుకు నిన్నటి (శుక్రవారం) సంపత్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ యజమాని ఇంద్రసేనారెడ్డిని సి.బి.సి.ఐ. ఇన్‌స్పెక్టర్ శ్రీ రాజమల్లారెడ్డి అరెస్టు చేశారు. కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్‌కి ఈ ఇనుము, ఉక్కు అప్పగించవలసింది.

సింగరేణి కాలరీస్ సంస్థకు చెందిన ఇనుము, ఉక్కును తన గిడ్డంగిలో దుర్వినియోగపరచినట్లు, అరెస్టు కావడానికి ముందు రోజే ఆ కంపెనీ యజమాని పేరు బంజారా పోలీసు స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చారు.

ఎస్.పి. శ్రీ జగన్ మోహన్, డి.ఎస్.పి. శ్రీ ఎ.ఎస్. రావుమూర్తి పర్యవేక్షణలో పోలీసు అధికారులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

1975 జనవరి 18 శనివారం	1975 జనవరి 19 ఆదివారం
శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్య శుద్ధ॥ షష్ఠి: రా॥ 1-19 ఉత్తరాషాఢ: రా॥ 2-13 వర్జ్యం: ఉ॥ 10-31 నుంచి 12-15 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్య శుద్ధ॥ సప్తమి: తె॥ 3-09 రేవతి: తె॥ 4-04 వర్జ్యం: మ॥ 3-08 నుంచి 4-15 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రెండు మిత్రదేశాలు

హిందూ మహాసముద్ర ప్రాంత దేశాల సమస్యల మధ్య సామ్యాలు చాలావున్నాయి. ముఖ్యంగా దురాశతో, దురహంకారంతో, స్వీయ ప్రాబల్య విస్తరణకాంక్షతో కొన్ని అగ్రరాజ్యాలు హిందూ మహాసముద్ర ప్రాంతంలో స్థావరాలను ఏర్పాటుచేసుకొనడానికి యత్నిస్తున్న దృష్ట్యా ఈ ప్రాంతాన్ని శాంతిమండలంగా చేయాలన్న కాంక్ష ఆ ప్రాంత దేశాలలో ఇటీవల ద్విగుణీకృతమైనది.

ఈ మేరకు ఈ రాజ్యాలు ఇటీవల ఐక్యరాజ్య సమితిలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి కూడా. అయినా, అగ్రరాజ్యాలు వాటి వని అవి మానలేదు.

ఈ పరిస్థితులలో ఇండియా పన్తున్న ఆ యా హిందూ మహాసముద్ర ప్రాంత దేశాల అధిపతులందరు ఈ సందర్భంలో ఒకే మాటగా, ఒకే వైఖరి వ్యక్తం చేస్తున్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో సైనిక స్థావరాలను ఏర్పాటుచేయడంవల్ల ఆ ప్రాంతంలో శాంతికి భంగం కలుగుతుందని, అందువల్ల దాన్ని శాంతిమండలం చేయడానికి ఈ సముద్ర ప్రాంత దేశాలన్నీ ఏకం కావాలన్నదే ఆ మాట. ఇటీవల భారతదేశం వచ్చిన మారిషస్ ప్రధాని వంటి వారెందరో ఈ సందర్భంలో ఇండియా అనుసరిస్తున్న వైఖరిని సమర్థించారు.

ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్న టాంజానియా ప్రధాని శ్రీ రషీద్ కవావా కూడా ఈ విధానాన్ని గట్టిగా బలపరచారు.

ఇండియా, టాంజానియాల మధ్య సామ్యం ఇంతేకాదు. జాత్యహంకార ప్రతిఘటనలోనేమి, పలసతత్వ నిర్మూలనలోనేమి ఉభయ దేశాల అభిప్రాయాలు ఒక్కటే. మొన్న న్యూఢిల్లీలో జరిగిన ఒక సన్మాన సభలో ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి పేర్కొన్నట్టు, ఇలా పెక్కు సమస్యలపై ఏకాభిప్రాయం వున్న దేశాలు ప్రపంచంలో ఎన్నో లేవు.

ముఖ్యంగా జాత్యహంకారం ప్రతిఘటన విషయంలో ఇండియా, టాంజానియాల అభిప్రాయాలు ఒక్కటే టాంజానియా పొరుగు దేశమైన ఉగాండాలో అమీన్ జాతి విద్వేష విధానాన్ని తీవ్రతరం చేసి, అక్కడి ఆసియా వాసులను, ముఖ్యంగా భారతీయులను పీడిస్తున్న సమయంలో టాంజానియాలో ప్రెసిడెంట్ జూలియస్ నైరేరే జాతి సామరస్య విధానాన్ని అవలంబించి, టాంజానియాలోని భారతీయులకు ఎట్టి చిక్కులు కలగకుండా చూడడం మన కృతజ్ఞతకు పాత్రమైనది.

ఇండియావలెనే టాంజానియా కూడా సోషలిస్టు విధానాలపట్ల విశ్వాసంగల దేశం. ఆ దేశం అభివృద్ధిపట్ల మనం మొదటినుంచి ఆసక్తిని ప్రదర్శిస్తూనే వున్నాము. కేవలం ఆసక్తిని ప్రదర్శించడమేకాదు — దాని అభివృద్ధికి మన శక్త్యనుసారం తోడ్పడుతూనే వున్నాము. టాంజానియాలోని బొగ్గు గనుల అభివృద్ధికి, అక్కడ లఘుపరిశ్రమల ఏర్పాటుకు ఇండియా తోడ్పడం చేస్తున్నది. అంతేకాక, టాంజానియానుంచి మనం హెచ్చుగా దిగుమతులను కూడా చేసుకుంటున్నాము. అక్కడినుంచి మనం అధికంగా దిగుమతి చేసుకునే జీడిపప్పు మన పశ్చిమ తీరంలోని జీడిపప్పు యంత్రాగారాలకు పని కల్పిస్తున్నది.

చిన్నదేశమైనా, పెద్ద దేశమైనా ఇరుగు పొరుగు దేశాలతో మైత్రి ఏ దేశానికైనా పెట్టనికోట. దురదృష్టవశాత్తు, మన ఇరుగు పొరుగుదేశాలు రెండు మనపై అసూయతో, అకారణంగా కత్తికట్టాయి. మనం స్నేహహస్తాన్ని చాచుతున్నా, అవి అపార్థం చేసుకుంటున్నాయి. ఇట్టి పరిస్థితులలో టాంజానియా వంటి మిత్రదేశంతో, అభ్యుదయకాముక దేశంతో, మనతో ఆదర్శ సామ్యం వున్న దేశంతో సంబంధాలను దృఢతరం చేసుకొనడం మనకు ఎంతైనా అవసరం.

ప్రస్తుతం టాంజానియా ప్రధాని భారత దేశ పర్యటన ఈ లక్ష్యసాధనకు దోహదం చేయగలదనడంలో ఎట్టి సందేహం లేదు

అప్పులపాలైన విశాఖ రేవుకార్మికులు

విశాఖపట్నం, జనవరి 17 — విశాఖ రేవు కార్మికులలో సుమారు 90 వరకు అప్పులపాలై జీవిస్తున్నారని, వీరిలో కొందరుండికి వచ్చేజీతం తమ అప్పులకు వడ్డీ చెల్లించడానికి కూడా సరిపోవడంలేదని ఆంధ్ర యూనివర్శిటీ కామర్స్ కాలేజీ జరిపిన పరిశీలనలో వెల్లడైనది.

ఇటీవల ఇక్కడ జరిగిన భారత ఆర్థిక మహాసభకు సమర్పించిన ఒక పత్రంలో ఈ వివరాలు పొందుపరచారు. రేవు కార్మికులలో మూడింట రెండు వంతుల మందికి ఒక్కొక్కరిపై ఆధారపడినవారి సంఖ్య అరుగురికి పైగా వుంటుందని కూడా ఆ పరిశీలనలో తెలియవచ్చింది.

స్టీవెడోర్ కార్మికులలో కొద్దిమంది మినహా, ఓడలనుంచి సరకు దింపేవారు, ఓడలకు వరుకు ఎత్తే కార్మికులు దిగజారిపోయారు. వారిని పనులలోకి తీసుకొనేటప్పుడుగాని ఆ తర్వాతగాని ఎట్టి రక్షణ ఇవ్వడం జరగలేదు.

స్టీవెడోర్ కార్మికుల ఆదాయాలలో చాలా హెచ్చు తగ్గులు వున్నాయి.

వ్యవసాయ రంగంపై పన్నులకు రాష్ట్రాల వైముఖ్యం: ప్లానింగ్ కమిషన్ ఆందోళన

న్యూఢిల్లీ, జనవరి 16 — వ్యవసాయ రంగంనుంచి లభిస్తున్న మొత్తం ఆదాయంలో ఆ రంగంమీద వస్తున్న పన్నుల రూపంలోని ఆదాయం ఒక శాతంకంటె తక్కువగా వున్నట్టు తెలుస్తున్నది.

ఆర్థిక రంగంలో అతి కీలకమైన పాత్ర వహిస్తున్న వ్యవసాయంలో వనరులను బాగా సమీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు నచ్చచెప్పడానికి కేంద్రం విఫలయత్నం గైకొంటున్నప్పటికీ వ్యవసాయ రంగం పన్నులకు అతీతంగానే వుండిపోతున్నది.

పన్ను విధింతపడకుండా విస్తృతంగా వున్న ఈ రంగం నుంచి వనరులను సమీకరించేందుకు తీవ్రమైన కృషి గైకొనడానికి రాష్ట్రాలు విముఖంగా వున్నాయి. రాష్ట్రాల ఈ వైఖరి ప్లానింగ్ కమిషన్‌ను కలవరపరుస్తున్నది.

ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్టంగా వున్నప్పుడు కేంద్రం నుంచి ఎక్కువ సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు పట్టబడుతున్న తరుణంలో ప్లానింగ్ కమిషన్‌ను ఇది పరింతగా పీడిస్తున్నది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదనపు వనరుల సమీకరణకు రాష్ట్రాలు మంచికృషి చేశాయనడంలో సందేహం ఎంతమాత్రం లేదు. 1974-75 ఆదిలో కంటే రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడింది.

రాష్ట్రాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరాన్ని మొత్తం 300 కోట్ల రూపాయల లోటుతో ప్రారంభించాయి. అయితే అదనపు వనరుల సమీకరణకు అవి చేస్తున్న కృషి వలన 300 నుంచి 351 కోట్ల రూపాయల మేరకు ఫలితాలు ఒనగూడవచ్చు. వార్షిక ప్రణాళిక లక్ష్యం అయిన 227 కోట్ల కంటే ఇది సుమారు కోట్లు ఎక్కువ.

రాష్ట్ర కమిటీ సిఫారసుల మేరకు వ్యవసాయ రంగంలోని సంపన్నులపై పన్ను విధించవలసిన అవసరం వున్నదని. అప్పటి ఆర్థిక మంత్రి శ్రీ వై.బి. చవాన్ కడచిన మే నెలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశలో కొన్ని చర్యలు గైకొన్నాయికూడా.

ఏడాదిపాటు రైతుల బుణ బాధ నివృత్తి

తమిళనాడు ప్రభుత్వం చర్య

మద్రాసు, జనవరి 16 — తమిళనాడులో కరవు పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయదారులు నుంచి బుణాలు రాబట్టుకొనడంలో కొద్ది సంబంధమైన చర్యలను ఒక ఏడాదిపాటు గైకొనకుండాచేస్తూ తమిళనాడు ప్రభుత్వం నేడొక ఆర్డినెన్సు జారీచేసింది.

ఈ ఆర్డినెన్సు వెంటనే నేటి నుంచి అమలులోకి వస్తుంది.

అప్పు రాబట్టుకొనడంకోసం కొన్నిచోట్ల దాదాపుయదారికి ఏదులేకుండా, బుణాలు రాబట్టుకొనడం కోసం ఎవరైనా వ్యవసాయదారుడిపై దాడి చేస్తున్న దిక్కేమి అమలుపరచకుండా ఈ ఆర్డినెన్సు రక్షణ కల్పిస్తుంది.

రేవు కార్మికుల సమ్మె దృష్ట్యా దేశరక్షణ నిబంధనల అమలు

న్యూఢిల్లీ, జనవరి 16 — కలకత్తా మినహా దేశంలోని అన్ని పెద్ద రేవులలోని కార్మికుల సమ్మెను నిషేధించడానికి కేంద్ర ప్రభుత్వం దేశ రక్షణ నిబంధనల చట్టం కింద 118వ నిబంధనను అమలుపరుస్తున్నట్టు ప్రకటించింది.

కలకత్తా మినహా అన్ని రేవులలో అత్యవసరంగా సమ్మెకాకుండా జరపడానికి వీలుగా 119 నిబంధనను కూడా అమలుపరుస్తున్నది.

కలకత్తా రేవు విషయంలో దేశ రక్షణ నిబంధనల కింద అవసరమైన ఉత్తర్వులు ఇదివరకే అమలులో వున్నాయి.

శ్రీ కులకర్ణి వివరణ

బొంబాయి జనవరి 16 — కార్మికుల సహాయంగా కరవుభత్యాన్ని ఎంతపెంచేది, నూతన వేతన వ్యవస్థ ఏ పద్ధతిగా వుండేది ప్రభుత్వం స్పష్టంగా చెప్పడానికి ముందుగా రాకపోవడంవల్లనే నిన్న రాత్రి కేంద్రప్రభుత్వంతో జరిపిన సంప్రతింపులు విఫలమైనవని రేవు కార్మికుల నాయకుడు శ్రీ కులకర్ణి అన్నారు.

"చర్చలకు సర్వదా సిద్ధమే"

న్యూఢిల్లీ, జనవరి 16 — సంప్రతింపులకు సర్వదా సిద్ధంగా వున్నట్టు రేవు కార్మికుల సమాఖ్య నేడు ప్రకటించింది

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఇంద్రజిత్ గుప్త పత్రికా ప్రకటన చేస్తూ, నెల రోజుల క్రితమే సమ్మె నోటీసు జారీచేసినా సమస్య పరిష్కారం కావడాన్ని ప్రభుత్వం పట్టించుకొనలేదని ఆరోపించారు.

రైతులకు 50 వేల బుణాల మంజూరు

హుజూరాబాద్ సమితిలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరాబాద్, జనవరి 17 — కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పంచాయతి సమితిలోని రైతులకు ఎరువులు, విత్తనాలు మరియు క్రిమిసంహారక మందులకుగాను 50,400 రూపాయల మంజూరు చేసినట్టు సమితి అధ్యక్షుడు శ్రీ కేతిరి రాంరెడ్డి ఇటీవల ఎల్కతుర్తి గ్రామంలో జరిగిన సమావేశంలో తెలియజేశారు.

సమితి పరిధిలో 25 వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లుకూడా ఆయన చెప్పారు.

వి. డి. టి. శ్రీ జి. లక్ష్మణస్వామి కూడా సభలో ప్రసంగించారు.

విజయవాడ విశేషాలు

బియ్యం సరఫరా : 'బి' కార్డులవారిపట్ల నిరక్ష్యం

చౌక డిపోలలో 'సి', 'డి' కార్డులపై ఇచ్చే బియ్యాన్ని 25 కిలోలకు పెంచడానికి అధికారులు నిర్ణయించారు. పేద ప్రజలకు ఈ నిర్ణయం ఎంతయినా సంతోషం కలిగిస్తుంది.

అయితే, 'బి' కార్డులవారికి మాత్రం అధికారుల నిర్ణయం నిరాశను పెంచుతున్నది. తమకు కూడా బియ్యం సరఫరాచేయాలని చాలా కాలంగా వీరు కోరుతున్నారు. సమంజసమైన వారి కోర్కె మాత్రం నెరవేరడంలేదు.

బ్యాంకులో పనిచేస్తున్న ఒకాయన వున్నారు. ఆయన జీతం 600 కు పైనే. అయినప్పటికీ ఆయన ప్రమేయం లేకుండానే 'బి' కార్డు వచ్చింది. అవసరం వున్నా, బయటకొనుక్కునే స్తోమతువున్న ఆయనకు చౌక డిపోలో బియ్యం దొరుకుతున్నాయి. ఇది ఒకటి ఉదాహరణ మాత్రమే. ఇలాంటి సందర్భాలు అనేకం. కాని 300 రూపాయల ఆదాయం వచ్చే సాధారణ ఉద్యోగికి మాత్రం అందు బిజంచెప్పిన ప్రకారంగా 'బి' కార్డు లభించి, బియ్యం దొరకడంలేదు. ఇది దయనీయమైన పరిస్థితి. పోనీ, పొరపాటునో, అక్రమంగానో, 'సి' కార్డు వచ్చినవారిని వదిలేద్దాము.

అసలు 'సి' కార్డుకు, 'బి' కార్డుకు లాభాయంలో వున్న తేడా ఎంతో ఇంకా వివరంగా చూస్తే, 'బి' కార్డుకు, 'సి' కార్డుకు కొనుగోలు శక్తిలో రెండా ఎంత వుంటుంది? సుమారుగా వరి కార్డులను పరిశీలిస్తే ఇలాంటి తేడా కొన్నిసార్లు చెరిపోతుంది. మరి ఇలాంటి సమయంలో 'సి' కార్డులో వాటుగానో, లేదా 'బి' కార్డుదారుకు అధికారిక పనులు అధికారులు దృఢంగా నిర్ణయించినట్లయితే, కొంత అక్కరగానో యివ్వవచ్చు కదా!

"బి" కార్డుల సంఖ్య అధికం అనే వాదం ఒకటి వున్నది. వీరందరికి సరఫరా చేయడానికి తగినన్ని బియ్యం లభ్యం కావన్నది కూడా ఈ వాదన సారాంశం. అంటే, అధికులను ప్రత్యక్షంగా నష్టపరిచే నాణెగు తరగుటగా సమర్థించారా అని "బి" కార్డులవారు ఇక్కడ ప్రశ్నిస్తున్నారు. పోనీ, అలాగే అనుకున్నా, సి, డి కార్డులను తీసివేసి ఒక్క బి కార్డుతో అయినా బియ్యం సరఫరా చేయవచ్చుకదా అని కూడా వారు ప్రశ్నిస్తున్నారు.

తరుగు ప్రాంతం అయిన నీలాపట్నంలో ఇంకా పరిస్థితి ఇతర పట్టణాలలో మధ్యతరగతి ఆదాయ వర్గానికి చెందిన కార్డులకు కూడా నెలకు కిలోలు ఇస్తూవుండడం ఇక్కడ గమనార్హం. ఇప్పుడే పరిస్థితి ఇలా వున్నప్పుడు "పీక్" సీజన్‌లో తమకు బియ్యానికి మరీ కటకట ఏర్పడుతుందని "బి" కార్డుల వారు భయపడుతున్నారు. కృష్ణా జిల్లా అధికారులు "బి" కార్డులవారి విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలించి, సత్వరమే తగు నిర్ణయంచేసి, వారికి కూడా కొంత వెసులుబాటు కలిగించడం అవసరం.

—ఐ.వి.ఆర్.

కొత్త ఇంగ్లీషు పుస్తకం

కేంద్రం, రాష్ట్రాల సంబంధాలు

కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాలలో ఏర్పడే కలతలను గురించి, ముఖ్యంగా ఆర్థిక సంబంధాలలోని అభిప్రాయభేదాలను గురించి ఏకరువుపెట్టడం సులభమే. ఈ కలతలను తొలగించే మార్గాలను గురించి, లేదా కనీసం వాటిని తగ్గించే మార్గాలను గురించి పేర్కొనడం మాత్రం కష్టం. కేంద్ర రాష్ట్రాలకు ఈ సమస్యలను బాగా అధ్యయనం చేసినవారే: పరిణతానుభవం కలవారే.

కర్ణాటక ప్రభుత్వానికి ప్రస్తుతం ఆర్థిక సలహాదారుగా పనిచేస్తున్న డాక్టర్ డి. ఎం. నంజుండప్ప అటివారే. ఆయన వ్రాసిన "ఇండియన్ — గవర్నమెంట్ ఫైనాన్షియల్ రిలేషన్స్ ఇన్ ఇండియా" అన్న గ్రంథం సారాంశ వాక్యములను వుద్దేశించినవి కాకపోయినా, వివరాలను అవి కొంగు బంగారం. దానిలో విద్యాత్మకమైన మూడవ అధ్యాయం వున్నాయి. (స్టెర్లింగ్ పబ్లిషర్స్, న్యూఢిల్లీ—16 వెల 30 రూపాయలు).

జనవాక్యం

ప్రపంచ తెలుగు మహాసభలు

ఆదిలోనే హంసపాదన్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ ఆంధ్రమహాసభలను కాక, ప్రపంచ తెలుగు మహాసభలని ప్రకటించడంలో పొరపాటు దొర్లినట్లయింది.

ఈ తెలుగు మహాసభలు మొదలైనా — ఆంధ్రప్రదేశ్ నేడు పోస్టవియండి తెలంగాణ (తెలుగుదేశ) ప్రభుత్వం అని ప్రకటించుకుంటే మేలు అనుకుంటే.

తెలుగు తెర్మిలింగ రాష్ట్రం నుంచి త్రిలింగాన్ని తెలుగుగా మారి తెనుగుగా తలమారి అవుతున్నది. కళింగ, అంగ, వంగమైనట్లుగా పేర్కొనబడిన దేశాలలోని "కళింగ" తెలుగువారుకూడ కలిసి నివాస ప్రాంతమే. అల్ప తెనుగనను. అల్ప సంస్కృతికి అది దగ్గిపిట్టు.

త్రిలింగ దేశమంటే ద్వాదశలింగాల ప్రాంతాలలోని మూడు లింగ ప్రదేశాలు కలిసివుండుతున్నవేగాని, (లేదా లింగాలున్న తావులైనందుగాని) మూడు లింగాలకు మించుకైనా మిథులింగం (స్త్రీకాంతలు) మించుగా పరిగణ వికాస్తవపడింది. అందులో మొదటే తెలుగు పదం ఆవిర్భవించింది. మొట్టమొదట గ్రహించిన శ్రీ గోపాలుని నన్నయ భట్టారకుడు లోని కావ్య రచన చేసిన వ్యక్తి మనుగడ నిరూపించి తెలుగనీమాయే. ఆంధ్ర మంటి తెలుగు శబ్దం జనించలేదు తెలుగు శబ్దం కళింగం నుంచి ఆవిర్భవించింది. తెలుగు శబ్దం, కళ శబ్దం కల్యాణకారకం. కనుకనే దాని పుట్టుకే. తెలుగుంటే తెలంగాణమనే పొరణి అర్థమవుతుంది. విజ్ఞులకే హృదయాక్షరములు గాని అవజ్ఞతకు పాత్రం వుండరు.

తెలుగు సాహిత్యం మొదట గుర్తించిన తొలి రాజు మహేంద్రవరంనుంచి కడపటి వరకు ఆయనే కాదు. త్యాగయ, రామదాసు, భక్త, పింగళి లాంటి కవుల అపూర్వ ప్రజ్ఞా ప్రావీణ్యాలు మనవంటి. యావద్భారతానికి అవిర్భవించినది ఈ తెలుగునేలదే.

తెలుగు భాష మనదేశపు దేశాలకు దాటిన దిగ్విజయాలు పాత్రములు చిత్రములు, శాస్త్రములు, కళలలో వాటికన్నా మేటి మానవుడు జూచిన మహనీయుల గ్రంథాలను, చిత్రాలను తెలుగు నేలలోని పల్లెలు, పట్టణాలు, పురాణ కాలంనుంచి ప్రశస్తి పొందిన వాటి పైకి తీసి అనాటి ప్రజల పైలోగాన్ని నాయకులార్య, కీర్తి భద్రాచార్యాదిగా గలవారం కృషి పరిశోధించి తెలియపరచగలిగారు. తెలియజేసినవారి శిష్యులు ప్రజ్ఞా ప్రావీణ్యాలను ప్రోదిచేసి ప్రస్తుతంచేసే పని అవసరాన్ని తెలుగులోక మాకిచ్చుట మహాజనమే.

(ప్రకాశంద్ర శిలం ఇయినాత.

అరబ్ భూభాగాలనుంచి మూడు నెలలలో ఇజ్రాయెల్ వైదొలగాలి": సాదత్ స్పష్టీకరణ

టీరూట్ జనవరి 16 — అరబ్ దేశాలనుంచి మూడు నెలలలోగా వైదొలగాలని, లేకపోతే శాంతి సాధనకై కిసింజర్ చేసిన ప్రతిపాదనలకు కట్టుబడి వుండజాలమని ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్ నేడు స్పష్టంచేశారు.

"మూడు నెలలలోగా మూడు రంగాలలో ఇజ్రాయెల్ వైదొలగడం కంటె మరొకటి సంతృప్తికరమైనదేమీ కాదు" అని ఆయన టీరూట్ పత్రిక "అల్ అహ్రామ్"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.

పత్రిక ఇంటర్వ్యూ విన్న ప్రకటించింది.

"ఈ సంవత్సరంలో భవిష్యత్తు తేలిపోతుంది. ఎందువల్లనంటే అమెరికాలో వచ్చే సంవత్సరం ఎన్నికలు జరుగుతాయి. త్వరలో ఇజ్రాయెల్ వైదొలగకపోతే శాంతి పథకం హోజరుపుతాయి అక్కడ "తీవ్ర పరిణామాలు" ఏర్పడితాయి అని అన్నారు.

"తీవ్ర పరిణామాలు" అంటే ఏమిటో ఆ పత్రిక వివరించలేదు. అయితే, అమెరికా, ఇజ్రాయెల్ లేకుండా రష్యా పర్యవేక్షణలో జెనీవా సభకు అరబ్ దేశాలు ఏర్పాటు చేయవచ్చునని సంప్రతింపులు జరుపుతారుగా జరపడానికి కిసింజర్ ప్రతిపాదించిన పథకాన్ని తిరస్కరించవచ్చునని తెలుస్తున్నది.

సినాయ్‌రంగంపై ఏకపక్షంగా ఇజ్రాయెల్‌తో ఎనుకొనే ఒప్పందాన్ని సాదత్ త్రోసివుచ్చారు

యుద్ధ ప్రజ్వలన

టెల్‌అవీవ్, జనవరి 17 — నేడు దక్షిణ లెబనాన్ సరిహద్దు ప్రాంతంలో పాలస్తీనా గెరిల్లాలకు, ఇజ్రాయెల్ సైనికులకు మధ్య తరిగి పాయుధ సంఘర్షణలు జరిగినట్టు తెలుస్తున్నది.

ఇజ్రాయెలీ టాంకులు సరిహద్దును దాటినట్టు లెబనాన్ వార్తలు తెలుపుతున్నాయి.

దక్షిణ లెబనాన్‌లో నేటి ఇరుయం తమ టాంకులు గెరిల్లాల కాల్పులకు ప్రతిగా కాల్పులు జరిపినట్టు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి పేర్కొన్నారు

మిజోరమ్ పరిస్థితి

పోలీస్ ఆఫీసర్ల హత్య పై దర్యాప్తు కొనసాగింపు

షిల్లాంగ్, జనవరి 17 — మిజోరమ్‌లో ముగ్గురు పోలీసు ఉన్నతాధికారుల హత్య సందర్భంలో దర్యాప్తుకోసం అయిజాల్‌లోని బ్రిగేడ్ ప్రధాన కార్యాలయంలో భద్రతాదళాలు కర్ఫ్యంవించిన ఆర్డరులో ఒక రైన ప్రభుత్వాధికారిని విచారణ జరిపిన తర్వాత విడుదల చేశారు.

తిరుగుబాటుదారుగా అనుమానిస్తున్న మిగిలిన అయిదుగురిని విస్తృతంగా విచారణ జరిపారని, అయితే, ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలు ఏవీ ఇంతవరకు కనిపించలేదని. మరికొంత దర్యాప్తు జరిపే నిమిత్తం వారిని బ్రిగేడ్ ప్రధాన కార్యాలయంలోనే వుంచారని నే డిక్కడ అధికార ప్రతినిధి వెల్లడించారు.

హంతకులు ఉపయోగించిన జీప్ యజమాని ప్రభుత్వాధికారి అన్న అనుమానంపై ఆయనను అరెస్టు చేయడం జరిగింది.

కరెన్సీ మార్పు పేరుతో మోసం

ఎర్లెండులో ముగ్గురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 — ఖమ్మం జిల్లా ఎర్లెండు పోలీసులు నకిలీ హోలు యజమానిని మోసగించడానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

పది వేల రూపాయల పాత కరెన్సీకి బదులు 30 వేల రూపాయల నోట్లు ఇవ్వవలసని దుష్టులాలోకు ఆ ముగ్గురు వ్యక్తులు ఆశ పెట్టారట.

పోలీసులు విడుదలచేసిన పత్రికా ప్రకటన ప్రకారం ముద్దాయిలు పట్టణం వెలుపల కారులో ఎదురుచూస్తూ వుండగా పోలీసులు వచ్చి అరెస్టు చేయడంతో ముద్దాయిలు చక్కిరైనారు.

కారు నోట్ల కట్టలను స్వాధీనం చేసుకొన్నారు. వంద రూపాయల నోట్లు సైజులో తెల్ల కాగితాలను కత్తిరించి, కట్టలు కట్టి రెండు వైపులా పంచనోట్లను పెట్టి కట్టినట్టు కూడా తెలుస్తున్నది.

అరెస్టు అయిన వ్యక్తులు: పెరుగుళ్ళ పాడుకు చెందిన పోపురామయ్య, విజయవాడకు చెందిన నిమ్మగడ్డ సుబ్బారావు, వీరపల్లికి చెందిన లంక మదుసూదనరావును అరెస్టు చేయగా, వైడేవాలెంకు చెందిన రేపాల మోహనరావు పరారు అయినాడు

అరెస్టు అయిన వ్యక్తులను రిమాండులో వుంచారు.

ఆరు నెలల లోపు జైలుశిక్ష పొందినవారికి పెన్షన్లు

హైదరాబాద్, జనవరి 17 — స్వాతంత్ర్యోద్యమకాలంలో ఆరు నెలలలోపు జైలుశిక్ష అనుభవించినవారికి కూడా పెన్షన్లు మంజూరుచేయాలని సహకారం చేసే విషయం పి. వి. నరసింహారావు, జాంధవన్, హైదరాబాద్ ఒక ప్రకటనలో కోరారు.

హైదరాబాద్‌లో అఖిలభారత సంగీత పోటీలు

జనవరి 31 నుంచి ఫిబ్రవరి 9 వరకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 17 — స్థానిక నవ్యనాటక సమితి, వై.ఎం.సి.ఎ. ఆధ్వర్యంలో ఈనెల 31 నుంచి ఫిబ్రవరి తొమ్మిదివరకు హైదరాబాద్‌లో పదవ అఖిలభారత సంగీత, నృత్య పోటీలను నిర్వహిస్తుంది.

కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి, ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన 100 మంది ఈ పోటీలో పాల్గొనగలరు.

ఫిబ్రవరి రెండవ తేదీన సంగీత సంధ్యా గోష్ఠి జరుగుతుంది.

జనవరి 31 వ తేదీన రవీంద్రభారతిలో ఉత్సవాల ప్రారంభోత్సవం జరుగుతుంది. బహుమతి విజేతల ప్రదర్శనలు ఫిబ్రవరి 9 న వుంటాయి.

భారత-టాంజానియాల సంయుక్త సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 17 — భారత, టాంజానియా దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక రంగాలలో పరస్పర సహకారం కోసం ప్రతిపాదించిన సంయుక్త సంఘం ఏర్పాటు విషయం ఉభయ దేశాలు నేడు సభ్యులను మార్చు చేసుకొన్నాయి. టాంజానియా ప్రధాని కవావా పర్యటన ప్రారంభమైన మూడవరోజున సాంస్కృతిక ఒప్పందంపై నేడు సంతకాలు జరిగినాయి.

సంయుక్త సంఘం ఏర్పాటుకు సంబంధించిన పత్రాలను విదేశాంగ మంత్రి శ్రీ వి.పి. టాండన్, టాంజానియా కార్మిక మంత్రి శ్రీ జి. మపుండా మార్పు చేసుకొగా సాంస్కృతిక ఒప్పందంపై విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్, శ్రీ మపుండా సంతకాలు చేశారు.

కొండచేలిలో నాటుబాంబులు కలిగివున్నందుకు అరెస్టు

హైదరాబాద్, జనవరి 17 — కర్నూలు జిల్లా బంగనపల్లి తాలూకా కొండచేలి గ్రామంలో నాటుబాంబులు కలిగివున్నందుకు పోలీస్ కానిస్టేబుల్ పోలీసులు ఇటీవల అరెస్టుచేశారు. అంతే ఇంటిలో బాంబులు కొన్ని కనుగొన్నారు. వాటి ని ఆయుధాలు చేయడానికి ఉపయోగించే వస్తువులను కూడా స్వాధీనం చేసికున్నట్లు నిన్న ఇక్కడ విడుదలైన అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ పోర్డ్ ఇండియా పర్యటన

ఇంకా రేదీ నిర్ణయం జరగలేదట

వాషింగ్టన్, జనవరి 17 — ప్రెసిడెంట్ ఫోర్డ్ ఇండియా పర్యటన తేదీ నిర్ణయించే విషయమై భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్‌తో చర్చలు జరిపినట్టు విదేశాంగ శాఖ అధికారులు చెప్పారు.

ఫోర్డ్ పర్యటన తేదీ నిర్ణయం ఇంకా జరగలేదని కూడా ఆ వర్గాలవారు చెప్పారు

ఫోర్డ్ వచ్చే అక్టోబర్‌లో ఇండియా సందర్శించనున్నట్టు న్యూఢిల్లీలో వెలువడిన వార్తలను ఇక్కడ ఎవరూ ధ్రువీకరించలేదు.

అమెరికా, రష్యా సామరస్య కృషికి తీవ్ర విఘాతం

వాణిజ్య ఒప్పందం రద్దుపై కిసింజర్ వ్యాఖ్య

వాషింగ్టన్, జనవరి 17 — అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని సోవియెట్ యూనియన్ తిరస్కరించిన పరిణామం రెండు దేశాలమధ్య సామరస్య సాధన కృషికి విఘాతం కలిగినదని విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ పేర్కొన్నారు.

ఆయన విన్న ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, రెండు దేశాల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని సామరస్య విధానాన్ని కొనసాగించవచ్చునని చెప్పారు.

రెండు దేశాలమధ్య సామరస్యం పరిఢంగా యూరప్‌లో నిర్దుష్టమైన పరిణామాలు కానవచ్చునని ఆయన పేర్కొన్నారు.

సోవియెట్ రాయబారి స్వదేశం పయనం

ఇది ఇలావుండగా, అమెరికాలోని సోవియెట్ రాయబారి అంబాసిడర్ డోబ్రినిన్ వచ్చే వారం స్వదేశం వెడుతున్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం రద్దు అయిన పరిణామం సోవియెట్ విదేశాంగ విధానాన్ని సమీక్షించడానికి డోబ్రినిన్‌ను స్వదేశం రావలసిందిగా క్రెమ్లిన్ నాయకత్వం ఆదేశించినట్లు తెలుస్తున్నది.

సోవియెట్ యూనియన్‌తో సంబంధాలను మెరుగుపరిచేసానడానికి ఎట్టి చర్యలు గైకొనాలన్న విషయమై పార్టీ ప్రభుత్వం కాంగ్రెసుతో సంప్రతింపులు ప్రారంభించినట్లు డాక్టర్ కిసింజర్ చెప్పారు.

రష్యాతో సంబంధాలు మెరుగుపరచుకొనడానికి అమెరికా తిరిగి కృషి ప్రారంభించగలదని డాక్టర్ కిసింజర్ చెప్పారు

పెట్రోల్ ఉత్పత్తి దేశాలకు తిరిగి హెచ్చరిక

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు అధికంగా చిక్కులను ఎదుర్కొనవలసివస్తుందని పెట్రోల్ ఉత్పత్తి చేసే దేశాలపై బలప్రయోగానికి అవకాశం లేకపోలేదని డాక్టర్ కిసింజర్ హెచ్చరించారు.

అయితే, అట్టి పరిస్థితి ఏర్పడబోదనే తాను ఆశిస్తున్నట్లు ఆయన స్పష్టం

ధనిక, నిర్ధనిక దేశాల మధ్య పెరిగిపోతున్న అంతరాలు

ఆసియా ఫెడరలిస్టుల సభలో రాష్ట్రపతి ఆందోళన

న్యూఢిల్లీ, జనవరి 16— ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను పునః పరిశీలించుకోవలసిందని, అలా చేసినట్టయితే ప్రపంచ వనరులను సమానంగా ఉపయోగించుకొనవచ్చునని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నేడు సూచించారు.

ప్రపంచ ఫెడరలిస్టుల చతుర్థ ఆసియా మహాసభను ప్రారంభిస్తూ ఆయన అన్నారు.

ధనిక, నిర్ధనిక దేశాల మధ్య వ్యత్యాసాలు పెరిగిపోతున్నందుకు విచారించారు.

మానవులలో ఒకవర్గం మితిమీరిన భోగాలతో జీవితం గడుపుతుండగా మరొకవర్గం పూట గడవడం కష్టమైన స్థితిలో జీవిస్తున్నదని. వర్ధమాన దేశాలలో నిత్యావసర వస్తువుల కొరత వల్ల కోట్లాది మంది జీవితాలు ప్రమాదం పడ్డాయని. విశ్వానికి ప్రమాదంలో కొరత లేదని యుద్ధాల సమస్య సంపన్న దేశాలు అమితంగా విలాస జీవనం గడపడానికి అలవాటు పడడమేనని రాష్ట్రపతి విమర్శించారు.

వారం రోజులపాటు జరిగే ఈ సభకు ప్రపంచం నలుమూలలనుంచి 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. వారిలో నోబెల్ బహుమాన గ్రహీతలు, రాజకీయ నాయకులు, మతాధిపతులు, విద్యావేత్తలు కార్మికులు, వ్యవసాయదారులు కూడా వున్నారు.

విస్సాకోడేరు సమితి బడ్జెట్టుకు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జనవరి 17— భీమవరం తాలూకా విస్సాకోడేరు సమితి సమావేశం ఈనెల మొదటివారంలో శ్రీ వెంకట్రామరాజు అధ్యక్షతన జరిగింది.

బి. డి. ఓ. శ్రీ కె. వరదింహారావు సూచన సంవత్సరపు బడ్జెట్టును ప్రతిపాదించారు.

ఆ బడ్జెట్టులో ప్రాథమిక విద్యకు 101500 రూపాయలు కేటాయించారు. ప్రజారోగ్యానికి 166000, సాంఘిక సంక్షేమ పథకాలకు 137600, రహదార్లకు 145000, వ్యవసాయాభివృద్ధికి 3 44-100, మహిళా సంక్షేమానికి 35 వేలు, జమ వినారణకు ఒక లక్ష రూపాయలు కేటాయించారు.

సభలు—సమావేశాలు

గుంటూరు జనవరి 17— కీర్తిశేషుడు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ 97 వ జయంతి సందర్భంగా హిందూకాలేజీ హైస్కూలులో 18 వ తేదీ సాయంత్రం 7 గంటలకు సభ జరుగుతుంది. శ్రీ నడింపల్లి నరసింహారావు అధ్యక్షతవహిస్తారు. కలెక్టర్ శ్రీ తుంగయ్య శ్రీ ఉన్నవ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు. 8 గంటలకు "మాలపల్లి" నాటకం ప్రదర్శన జరుగుతుంది. నాటక ప్రయోక్త శ్రీ ఎ.ఆర్. కృష్ణ రచయిత శ్రీ నన్నుమిత్ర. పెక్కు రంగస్థలాలపై ఒకేసారిగా నాటక ప్రదర్శన జరుగుతుంది.

ఒంగోలులో గ్రామోద్యోగుల రిలే నిరాహార దీక్షలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, జనవరి 17—రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం విజ్ఞప్తి మేరకు పరించి ఒంగోలు తాలూకా గ్రామోద్యోగులు తాలూకా కార్యాలయంఎదుట నేడు రిలేనిరాహార దీక్షలు ప్రారంభించారు. నేడు ప్రారంభించిన నిరాహార దీక్షలో మద్దిపాడు పిర్కా గ్రామోద్యోగులు శ్రీయుతులు వంకాయల పాటి వీరన్న, పడాల వెంకటేశ్వర్లు, సిరిగి రామయ్య, పాలి వెంకటేశ్వర్లు, దుంపా కృష్ణమోహన్ రెడ్డి, నేలటూరి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

తమ కోర్కెలు నెరవేరేవరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని వారు తెలియజేశారు.

93 మంది ముసవదాలోను 63 మంది, 106 మంది కరణాలలోను 69 మంది, 320 మంది నౌకర్లలోను 148 మంది సమ్మె నోటీసు ఇచ్చినట్టు ఇన్చార్జి తహశీల్దారు శ్రీ బి. వెంకటేశ్వర్లు తెలియజేశారు

సమ్మెలో 70 శాతం ఉద్యోగులు చేరినట్టు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ డి. సుబ్బారావు విలేకరులకు తెలియజేశారు.

వెనుకబడిన కులాల విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీలు

ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థి నాయకుల విజ్ఞప్తి

విశాఖపట్నం, జనవరి 17—రాష్ట్ర ప్రభుత్వం సౌకర్యం కల్పించినప్పటికీ ఆంధ్ర యూనివర్శిటీ అనుబంధ కళాశాలల అధికారులు వెనుకబడినకులాల విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీలు ఇవ్వకపోవం దురదృష్టకరమని ఆంధ్ర యూనివర్శిటీకిచెందిన నలుగురు విద్యార్థి నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారుల వైఖరిని వారు ఖండిస్తూ పై కోర్కె సాధనకోసం ఆందోళన చేయవలసిందిగా వెనుకబడిన కులాల విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ అనుబంధ కళాశాలల అడ్మిషన్లలో 25 శాతం వెనుకబడిన కులాల వారికి కేటాయించాలని, ఇతర యూనివర్శిటీలలో కూడా ఈ సౌకర్యం కలుగజేయాలని వారు ప్రభుత్వాన్నికోరారు. అనుబంధ కళాశాలను ప్రభుత్వంస్వాధీనం చేసుకోవాలని వారు సూచించారు.

అనంతపురంలో ఎ. ర. సం. మహాసభ

అనంతపురం, జనవరి 17—విప్లవ రచయితలసంఘం అయిదవ మహాసభ అనంతపురంలో 13, 14 తేదీలలో జరిగింది.

13 వ తేదీ ఉదయం శ్రీశ్రీ ఎర్రజండా ఎగురవేయడంతో సభలు మొదలయాయి 400 మంది ప్రతినిధులు, సభ్యులు వున్న సభలో శ్రీశ్రీ అధ్యక్షోపన్యాసమిచ్చారు. కార్యదర్శి శ్రీ కాశీపట్నం రామారావు తమ నివేదికను చదివారు.

ఉదయం "ప్రపంచవిప్లవవాలు—సాహిత్యం"గురించి శ్రీసి. ప్రసాద్ మాట్లాడారు. "సార్వలౌకికవాదం, జనతా ప్రజాస్వామ్యం" గురించి శ్రీ గంగిరెడ్డి తమ వ్యాసం చదివిన మీదట ఆ విషయాలపై చర్చ జరిగింది. మధ్యాహ్నం "జానపద కళారూపాలు, విప్లవ ప్రచారం" గురించి శ్రీ రేవూరి వెంకటేశ్వర్రావు ఐదారే చదివారు. శ్రీ వర్రెస్ చదివిన "ప్రజా కళలు వాటి స్వభావం". వ్యాసంపై చర్చ జరిగింది సాయంత్రం 6 గంటలకు కవి సమ్మేళనం జరిగింది.

రాత్రి జన నాట్యమండలి విశాఖ హైదరాబాద్ దళాలు పాటలు, వీధి భాగవతం నృత్యాలు జరిగాయి

14 వ తేదీ ఉదయం 'విప్లవ సాహిత్య పరిశీలన' అను అంశంపై చెరబండరాజు అధ్యక్షతన కవిత్వం గురించి శ్రీశ్రీ మాట్లాడారు. కథ గురించి శ్రీపతి ప్రసంగ వ్యాసం చదవగా, నాటకం గురించి శ్రీ కె. ఎన్. రావు మాట్లాడారు.

మధ్యాహ్నం సర్వసభ్య సమావేశం జరిగింది. ముగా మన సత్వంలో పెట్టిన్న కార్యకలాపాలు సాగించి అనంతపురం సభలను భగ్నం చేయడానికి విఫల ప్రయత్నం చేసిన జ్వాలముఖి, నిఖిలేశ్వర్ లతోపాటు 14 మందిని ఏకగ్రీవంగా బహిష్కరించారు. సంస్థమీద నిందారోపణలు చేసి, విరసం కార్యకలాపాలకు దూరంగా వుంటున్న కడవ యానిల్ సభ్యులను ప్రాథమిక సభ్యత్వంనుంచి తొలగించారు.

శ్రీ కాశీపట్నం రామారావును సెక్రటరీగా ఎన్నుకున్నారు.

సాయంత్రం ఊరేగింపు, తదనంతరం బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు శ్రీశ్రీ, కాశీపట్నం, ఎం. టి. ఖాన్, కనకయ్య, కాశీపతి మాట్లాడారు.

అర్చకుల శిక్షణ పాఠశాల

శ్రీ పురుషోత్తమ నాయుడు ప్రకటన

విశాఖపట్నం, జనవరి 17—దేవాలయాలలో అర్చకుల సర్వీసులను పెరుగుపరచడానికి తిరుపతి లేదా హైదరాబాద్‌లో తిరుమల—తిరుపతి దేవస్థానం సహకారంతో శాశ్వత ప్రాతిపదికపై శిక్షణా పాఠశాలనునెలకొల్పనున్నట్టు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ శ్రీ పురుషోత్తమ నాయుడు చెప్పారు.

ప్రస్తుతం వున్న దేవాలయాల పునర్నిర్మాణానికి, దేవాలయ భూముల నుంచి ఆదాయం పెంచడానికి తాను అధిక ప్రాధాన్య మివ్వగలనని కమిషనర్ చెప్పారు.

ప్రభుత్వోద్యోగులు ముఖ్యంగా డాక్టర్లు, నర్సులు మతంలో కొంత శిక్షణ పొందాలని, అటువంటి శిక్షణ పొందిన పక్షంలో రోగులకు మరింత శ్రద్ధగా సేవచేయగలరని తాను అభిప్రాయ పడుతున్నట్టు శ్రీ పురుషోత్తమ నాయుడు పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యరక్షణలో పత్రికల పాత్ర

కర్నూలు సభలో వక్తల వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, జనవరి 17— పత్రికలు నిర్మొహమాటంగా, నిర్భీతిగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కర్నూలుజిల్లా కలెక్టరు శ్రీ కె. కోసలరాం ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య రక్షణలో పత్రికల పాత్ర గురుతరమైనదని ఆయన అన్నారు.

జిల్లా లిటరసీ అధ్యక్షుడు శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి ప్రసంగిస్తూ, పత్రికా స్వాతంత్ర్యం అన్నది నిజం వ్రాయడానికి స్వేచ్ఛ యేనని అన్నారు. జర్నలిస్టులలో నైతిక ప్రమాణాలు ఉన్నంతగావున్నప్పుడే పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ సాధ్యంకాగలదని ఆయన చెప్పారు.

డి. ఐ. జి. శ్రీ పి. వి. పట్టాభిరామన్ ప్రసంగిస్తూ, ప్రజలలో ప్రతి ఒక్కరు పత్రికను కొని చదవడం అలవరచుకోవాలని, ఇతరుల పత్రికలపై ఆధారపడే మన నైతత్వం పోవడాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ. వేణుగోపాలరావు తొలుత స్వాగతం పలికారు. శ్రీ కె. వి. శివశర్మ వందన సమర్పణ చేశారు.

వర్తకులకు హమాలీల విజ్ఞప్తి

రైల్వే హమాలీ కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. కృష్ణమూర్తి పెరిగిపోయిన ధరల కారణంగా, తాలీలు హెచ్చించడవలసిందిగా స్థానిక వర్తకులకు విజ్ఞప్తి చేశారు. తాలీల కోర్కెలమేరకు అంగీకరించదలియెడల నిరవధికంగా సమ్మె చేయాలని వారు నిశ్చయించుకున్నారు.

హిందూ ధర్మ మహాసమ్మేళనం

తిరుపతిలో ఈనెల 21, 22, 23 తేదీలలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 17— హిందూ సమాజంలోని వివిధ వర్గాల మధ్య భావ సమైక్యతను సాధించడం ప్రధాన లక్ష్యంగా ఏర్పడిన విశ్వహిందూ పరిషత్, ఆంధ్రప్రదేశ్ విభాగం ఆధ్వర్యాన ఈ నెల 21, 22, 23 తేదీలలో తిరుపతిలో హిందూధర్మ మహా సమ్మేళనం జరగనున్నది.

రాష్ట్రంలో అన్నిజిల్లాలనుంచి హాజరయ్యే 20 వేలమంది ప్రతినిధులు, శతాధికసంఖ్యలో జగద్గురువులు, సాధువుల సమక్షంలో, విశ్వజనీనము, లోకకల్యాణ కారకమైన హిందూ ధర్మం ప్రాశస్త్యాన్ని పునరుద్ఘాటించి, హిందువులలో ఆత్మవిశ్వాసాన్ని, స్వధర్మ నిర్వహణకు అవసరమైన ఉత్తేజాన్ని కలిగించడానికి కార్యాచరణకు ఉద్యుక్తులవుతారు.

ఈ సమ్మేళనం నిర్వహణలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షులు శ్రీ సి. అన్నారావు అధ్యక్షతన స్వాగత సమితి ఏర్పడింది.

21 వ తేదీ మంగళవారం సాయంత్రం ఆరుగంటలకు ఎర్రకోటమంత్రి శ్రీ పి. జనిరెడ్డి ధార్మిక ప్రదర్శన ప్రారంభిస్తారు.

22 వ తేదీన ఉదయం గోపూజలో కార్యక్రమం ప్రారంభమవుతుంది. దేవాదాయమంత్రి శ్రీ పాగి సూర్యనారాయణరాజు సమ్మేళనం ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తారు. ప్రసంగాలు. ఉపసమ్మేళనాలు ఉంటాయి.

23వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభమవుతుంది. తీర్మానాలు చేసిన అనంతరం, ప్రత్యేక ప్రసంగాలు వుంటాయి.

విశ్వహిందూ పరిషత్ ప్రాంత కార్యదర్శి శ్రీ కె. రామారావు, కృష్ణాజిల్లా విభాగం అధ్యక్షుడు శ్రీ ఎం. రాఘవాచార్యులు నేటి సాయంత్రం పత్రికా ప్రతినిధులకు ఈ విషయాలు తెలియజేశారు.

కృష్ణాజిల్లానుంచి దాదాపు రెండువేల మంది హాజరవుతున్నట్టు వారు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

తేదీ 12 సెప్టెంబరు 1974 లోగల జి.ఓ. ఆర్.టి. నెం. 1-21 హెల్త్ మాలు నెం. 4 (ఎ)ను ఉదహరిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు ఇచ్చిన తీర్పునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కడు శీఘ్రగతిగా పరిశీలించి శుద్ధి కార్యాతీతమైనదిగా నిర్ణయించినది.

ఈ తీర్పు ఫలితంగా తేదీ 1-12-74 న నిర్వహించిన ప్రవేశపరీక్షలు ఒక వర్గం అభ్యర్థులను మినహాయింపబడటంతో చెల్లుబాటు కానివై, రద్దు చేయబడి, అర్హతగల అభ్యర్థులందరికి సమాన అవకాశము కల్పించుటకు ఒకే విధానమైన పరీక్షను జరిపి, వీటి ఆధారంగా ప్రవేశమునకు యోగ్యతాయోగ్యతలు నిర్ణయించి చేయబడును. లోగడ నిర్వహించిన పరీక్ష రద్దుపర్చి తేదీ 31-12-74 తేదీనాటికి ఈ కోర్సులో ప్రవేశం పొందుటకు అర్హులైన అభ్యర్థులందరికి ఒకప్రవేశ పరీక్ష నిర్వహించబడును.

కావున 1974-75 సంవత్సరమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఇంటర్మీడియేట్/మొదటి సంవత్సరపు ఎం. బి. బి. ఎస్. కోర్సులో ప్రవేశమునకై తేదీ 31 డిసెంబరు 1974 తేదీనాటికి 16 సంవత్సరముల వయస్సు పూర్తియై, 22 సంవత్సరములకు లోపు వయసుగల అభ్యర్థులనుండి నిర్ణీత పారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. దరఖాస్తు ఫారము పొందే విధానము

దరఖాస్తుఫారము మరియు ప్రవేశమునకు సంబంధించిన వివరములను తెలిపే పత్రమును 9 జనవరి 1975 నుంచి 25-1-75 సా. 4-00 గంటలవరకు (తేదీ 13, 14 లో మినహా) హైదరాబాద్, విశాఖపట్నం గుంటూరు, కర్నూలు, తిరుపతిలోని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్స్ కార్యాలయములలో విక్రయించెదరు

పరీక్షలకు హాజరు కాదలచిన అభ్యర్థులు వ్రాతపూర్వకమైన అభ్యర్థనను రు. 5.00 లు "0581 — స్టేషనరీ అండ్ ప్రింటింగ్, సేలు ఆఫ్ గెజిట్ ఎస్టేటర్" అనే శీర్షికలో ఒక ప్రభుత్వ ఖజానాలో లేదా స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియాలో చెల్లించి చలానను మరియు స్వంత చిరునామా వ్రాసి రు. 2.50 పైసల పోస్టేజి స్టాంపులు అంటించిన 11 × 25 సెం.మీ సైజు కవరును జతపర్చి ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాల్‌వారికి పంపి పొందవచ్చును.

ఇదివరకే దరఖాస్తు చేసిన అభ్యర్థులు తిరిగి దరఖాస్తు చేయనవసరంలేదు. అయితే వారు రు 25.00 లను చలాను ద్వారా ప్రభుత్వ ఖజానాలో లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలో "080—మెడికల్ (ఎ) ఆలోపతి (ఎ) ట్యూషన్ ఫీజు అండర్ ఫీజు ఫర్ మెడికల్ ఎడ్యుకేషన్" అనే శీర్షికలో చెల్లించి (ఇందులో మార్కుల మెమో నకలు పంపుటకు రు. 5.00 లు కూడా చేర్చబడినది) తమ హాల్ టిక్కెట్లను పునరుద్ధరించుకోవలెను. ఒరిజినల్ హాల్ టిక్కెట్లను పోగొట్టుకున్నవారు దాని నకలుకొనుగోలు చేసి ఒరిజినల్ హాల్ టిక్కెట్లు పొందిన కళాశాల ప్రిన్సిపాల్ వారికి తెలిపిన శాఖకు అదనంగా ఒక రూపాయి చెల్లించి పాస్‌పోర్టు సైజు ఫొటోగ్రాఫును, దాఖలు చేసి, ఒరిజినల్ హాల్ టిక్కెట్టు యొక్క నెంబరును ఉదహరిస్తూ దరఖాస్తు పెట్టుకొనవలెను.

లోగడ దరఖాస్తు పెట్టుకొనియుండు పక్షమున దానినే సంబంధిత హాల్ టిక్కెట్లు జారీకాబడని అభ్యర్థులు, తమకు లోగడ హాల్ టిక్కెట్లు జారీ చేయబడలేదని పేర్కొంటూ, పోస్టల్ రిజిస్టరు నెంబరును తెలియపర్చి, పాస్‌పోర్టు సైజు ఫొటోలు, తమ దరఖాస్తుతో దాఖలు చేయవలెను.

3. అన్ని పత్రములూ సక్రమంగావుండి అవసరమైన డాక్యుమెంట్లు జతపర్చిన దరఖాస్తులు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు తేదీ 25—1—1975 తేదీ సా. 4.00 గంటలలోపు దాఖలు చేయవలెను. నిర్ణయించిన గడువు తేదీ సమయము తర్వాత ఎట్టి దరఖాస్తును అంగీకరించబడదు.

4. హాల్ టిక్కెట్లు ఆయా ప్రిన్సిపాల్స్ 27-1-1975 తేదీనుండి జారీచేయబడును.

5. ప్రవేశ పరీక్షలు 1975 ఫిబ్రవరి 23 వ తేదీ, ఆదివారంనాడు విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి, కర్నూలు, హైదరాబాద్‌లలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించబడును.

(సం) ఎస్.ఆర్.వి స్వామి,
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్.
80/Advt/75/9-1-75.

150 కిలోల గంజాయి స్వాధీనం

సూర్యాపేట తాలూకాలో పోలీసుల చర్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సూర్యాపేట, జనవరి 17—సూర్యాపేట తాలూకా మోతే పోలీసుస్టేషన్ పరిధిలో గత 14 వ తేదీ అర్ధరాత్రి రెండు చిన్న కార్లలో 150 కిలోల గంజాయి సూర్యాపేట డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ తిరుపతిరెడ్డి స్వాధీనం చేసుకున్నారు.

వరంగల్లుజిల్లా మహబూబాబాద్ తాలూకాలోని ధర్మారంతండా నుంచి 150 కిలోల గంజాయి, 10 300 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.

కేసు రిజిస్టరుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కారులలోవున్న అయిదుగురిని అరెస్టు చేశారు.

'పార్లమెంటు మాత్రమే దేశ భవిష్యత్తు నిర్ణయించబోదు'

జనసంఘం నాయకుడు శ్రీ బాజ్‌పాయ్ ఉద్ఘాటన

జబల్‌పూర్, జనవరి 16— పార్లమెంటు నాలుగు గోడల మధ్యనే దేశ భవిష్యత్తును నిర్ణయించడం జరుగజాలదు. ఈ కారణం చేతనే జనసంఘం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ బాజ్‌పాయ్ పార్లమెంటు నుంచి వైదొలగాలని కోరుతున్నారు.

అయితే, జనసంఘం పార్టీ శ్రీ బాజ్‌పాయ్ ఈ విధంగా చేయడానికి అనుమతి ఇవ్వడంలేదు.

పరోక్షదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ ఉద్యమం గురించి ప్రస్తావిస్తూ శ్రీ బాజ్‌పాయ్, అవినీతి, లంచగొండితనం, రెడ్‌టేపిజంవంటి పరిపాలనా సంబంధమైన దుర్లక్షణాలను రూపుమాపడానికి ఈ ఉద్యమం ప్రధానంగా ఉద్దేశింపబడిందని చెప్పారు ఈ ఉద్యమం హింసా చర్యలకు తావివ్వనున్నది అనడం పరికాదని ఆయన అన్నారు.

నేడిక్కడ యువకుల సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ బాజ్‌పాయ్. అల్పవిషయాలకోసం యువతరం తన శక్తియుక్తులను వృధాచేయరాదని అన్నారు.

అన్యాయం, నియంతృత్వ విధానాలు, అణచివేతలపై యువకులు తుదివరకు పోరాటం జరిపే దీక్ష పూనాలని ఆయన ఉద్బోధించారు. అటువంటిది జరిగిపుడే చీకట్లు తొలగి ఉషోదయం అవుతుందని శ్రీ బాజ్‌పాయ్ పేర్కొన్నారు.

ఇంటర్‌కు సమానంగా ప్రీ యూనివర్శిటీ కోర్సు

ఆంధ్ర యూనివర్శిటీ గుర్తింపు

హైదరాబాద్, జనవరి 16— ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే ఎంట్రెన్స్ పరీక్షలకు హాజరయ్యేందుకు ప్రీయూనివర్శిటీకోర్సును ఇంటర్ మీడియెట్‌కు సమానమైనదిగా ఆంధ్ర యూనివర్శిటీ గుర్తించిందని విద్యాశాఖమంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నేడు విలేకరులతో చెప్పారు.

మిశ్రా హత్య విషయంలో ప్రతిపక్షాలపై ప్రధాని నిందలు

నల్గురు కమ్యూనిస్టేతర ప్రతిపక్ష నాయకుల ఖండన

న్యూఢిల్లీ, జనవరి 16— శ్రీ లలిత నారాయణ్ మిశ్రా దారుణ హత్య విషయంలో ప్రతిపక్షాలను నిందించి అసత్యప్రచారాలు చేయవలదని నాలుగు కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలకుచెందిన నాయకులనేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి విజ్ఞప్తి చేశారు.

దురదృష్టకరమైన ఆ దాడులు ప్రేలుడు సంఘటనకు సంబంధించిన దర్యాప్తులో లోక్యం కల్పించుకోవడం జరుగదని బహిరంగంగా ప్రధాని ప్రకటించాలని కూడా వారు కోరారు.

శ్రీ మిశ్రా హత్యను ప్రతిపక్ష నాయకులందరూ ఎక్కడంతో ఖండించారని. అయితే ఇతర వ్యాఖ్యలు ఏమీ వారు చేయలేదని. ప్రధాని మాత్రం తన రాజకీయ ప్రత్యర్థులపై నిందాపూరితమైన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని వారొక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ మిశ్రా హత్య కేవలం ఒక రిహార్సల్ మాత్రమేనని, తదుపరినే ఈ సారి అఘాయిత్యం జరగవచ్చునని ప్రధాని ప్రకటన చేయడంవల్ల వారు వివరం వెలిబుచ్చారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం ఈ దుర్ఘటనకు దారితీసిందని పేర్కొనడం కన్న విపరీతం మరేదీ వుండబోదని ప్రతిపక్ష నాయకులు పేర్కొన్నారు.

విజయవాడలో సి.డి. కార్డులవారికిబియ్యం కోటా హెచ్చింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 16—విజయవాడలో సి. డి. కార్డుల వారికి ప్రస్తుతం ఇస్తున్న బియ్యం కోటాను 20 కిలోలనుంచి 25 కిలోలకు పెంచుతున్నారు. అలాగే బందరులో సి.డి. కార్డుల వారికి నెలకు పది కిలోలు బియ్యం ఇస్తారు కిలో రు. 1-50 పైసలకు వీటిని విక్రయిస్తారు.

ప్రతి నెలా 50 టన్నుల లెవి-ఫ్రీ బియ్యాన్ని జిల్లా కలెక్టర్‌కు అందచేయడానికి కృష్ణాజిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అంగీకరించింది.

అధికారుల బదిలీలు

హైదరాబాద్, జనవరి 17—హైదరాబాద్ జిల్లా కలెక్టరుగా బదిలీ అయిన శ్రీ యమి. రాఘవేంద్రరావును మార్కాపురం వరకు ఆర్థిక శాఖ ఉప కార్యదర్శిగానే కొనసాగవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్టు తెలిసింది.

బడ్జెట్ రూపొందించడం, బడ్జెట్ ప్రసంగం ముసాయిదాలు తయారుచేయడంలో శ్రీ రాఘవేంద్రరావు నిమగ్నమై వున్నందున ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.

నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాదరావు కొత్తగా తూకాల కంట్రోలర్‌గా నియమితులయ్యారు. నెల్లూరు డి. ఆర్. ఓ. శ్రీ కె. వి. హరికృష్ణబాబు జిల్లా కలెక్టరు బాధ్యతలను నిర్వహిస్తారు.

రెవిన్యూ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. వి. రావు గవర్నరు కార్యదర్శిగాను, శ్రీ ఎస్. సంతానం ఆర్థిక ప్రణాళికశాఖ సహాయ కార్యదర్శిగాను నియమితులయ్యారు.

ఫీల్డ్‌మార్షల్ మానెక్‌షా, జనవరి 15 వ తేదీన రోటరీ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ, ఇంగ్లాండ్ యుద్ధంలో ఇండియాకు సోవియెట్ యూనియన్‌తో సహా ఏ విదేశం సహాయంచేయలేదని ప్రకటించినట్టు పోస్టల్ వార్త

తుది దశకు చేరిన కాశ్మీర్ చర్చలు: మీర్జా అఫ్జల్ బేగ్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 16— కాశ్మీర్ భారత ప్రతినిధి తుదికి సంబంధించిన ఉపన్యాసాలు తుది దశలో వున్నాయని ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకుడు మీర్జా అఫ్జల్ బేగ్ తెలియజేశారు.

చర్చల నిమిత్తం షేక్ అబ్దుల్లాతోపాటు రాజధానిలో వుంటున్న శ్రీ బేగ్, చర్చలు కష్టదశలో వున్నాయని చెప్పడం భావ్యం కాదని. చర్చలు తుది దశలో వున్నాయని తాను చెప్పగలనని అన్నాడు.

ప్రస్తుతం జరుగుతున్న చర్చలు ఎంత కాలం కొనసాగాలనిప్రశ్నించగా, ప్రధాని మోర్చీల పర్యటనకు వెళ్ళివచ్చినందున, తిరిగి విచారణలు మొదలుకున్నందున మరి కొంత వ్యవధి పట్టవచ్చునని శ్రీ బేగ్ చెప్పారు.

శ్రీ బేగ్ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సయీద్ మీర్ ఖాసీంతో నేడు మరొక పర్యాయం చర్చలు జరిపారు. ప్రధానితో, అబ్దుల్లాతో చర్చలకై శ్రీ కాశీం కడచిన ఏడు మంది రోజులుగా న్యూఢిల్లీలో వుంటున్నారు. శ్రీ బేగ్ షేక్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు.

సహచరులతో ప్రధాని సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 16— కాశ్మీర్ భారత ప్రతినిధి ప్రధాని శ్రీమతి ఇందిరా నేడు తన సహచరులతో సంప్రతింపులు జరిపారు.

ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకుడు బేగ్ అభిప్రాయం ప్రకారం ఈ చర్చలు కడపటి దశలో వున్నాయి.

విదేశ వ్యవహారాల మంత్రి హోదాలో బేగ్, అబ్దుల్లాలతో సంప్రతింపులు జరిపిన వారిని ఒడబరిచడానికి అమెరికా న్యాయం చేకూర్చినట్టయితే, విప్లవ ప్రభుత్వం అధికారంలోగల బాధ్యతలన్నీ దక్షిణ వియత్నాం దారులు జరపడం అవసరమ మయ్యేదని కూడా సోవియెట్ ప్రభుత్వం విమర్శించింది.

పారిస్ ఒప్పందంపై సంతకం చేసినప్పటినుంచి అమెరికా 1100 టాంకులు, సాయుధ నౌకలు, 800 శిబిరాలు, 700 విమానాలు, 200 యుద్ధనౌకలను వియత్నాంకు పంపినట్టు వ్రాస్తూ వెల్లడి చేసింది

పారిస్ ఒప్పందాన్ని ఉల్లంఘించినఅమెరికా

—సోవియెట్ యూనియన్ ఆరోపణ

మాస్కో, జనవరి 16—వియత్నాం సమస్యపై 1973 జనవరిలో పారిస్‌లో చేసుకున్న ఒప్పందాన్ని అమెరికా కట్టుబడి లేదని రష్యా మొట్టమొదటివారిగా నేడు ఆరోపించింది.

ప్రావ్దా పత్రికలో సోవియెట్ ప్రభుత్వం ఈ అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

దళిత వారీగా వియత్నాంలో సైనిక దళాల ఉపసంహరణకు అవకాశం వున్నవారిని ఒడబడికకు అమెరికా న్యాయం చేయనట్టయితే, విప్లవ ప్రభుత్వం అధీనంలోగల బాధ్యతలన్నీ దక్షిణ వియత్నాం దారులు జరపడం అవసరమ మయ్యేదని కూడా సోవియెట్ ప్రభుత్వం విమర్శించింది.

పారిస్ ఒప్పందంపై సంతకం చేసినప్పటినుంచి అమెరికా 1100 టాంకులు, సాయుధ నౌకలు, 800 శిబిరాలు, 700 విమానాలు, 200 యుద్ధనౌకలను వియత్నాంకు పంపినట్టు ప్రావ్దా వెల్లడి చేసింది

పశ్చిమ గోదావరి జిల్లా గవరవరంలో కన్యకా పరమేశ్వరి శాఖోపండస్ట్రీస్‌కుసమితి అధ్యక్షుడు శ్రీ అల్లూరి సర్వారాయుడు ప్రారంభోత్సవంచేసినప్పటిచిత్రం అధ్యక్షతవహించినపరిశ్రమలశాఖఅసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎం ఎ రత్నంను కూడా ఫొటోలో చూడవచ్చు.

పల్లెలు - బస్తీలు

నూయిల్ కోట

సామర్ల కోట మునిసిపల్ ఉపాధ్యాయుల బకాయి జీతాలకోసం రాష్ట్ర ప్రభుత్వం 1,20 500 డబ్బు డబ్బు. అడ్‌హాక్ గ్రాంటుగా మంజూరు చేసిన సందర్భంగా సామర్ల మునిసిపల్ టీచర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులైన శ్రీ బి. సుబ్బారావు, శ్రీ మారెళ్ళపూడి వీరభద్రరావులు ఇటీవల ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, దీనికోసం కృషి జరిపిన శాసనమండలి సభ్యులైన శ్రీ డి శివరామరాజు, ప్రభృతులను అభినందించారు. నూరుశాతం గ్రాంట్ల

అంతర్రాష్ట్ర అథ్లెటిక్స్‌లో పంజాబ్‌కు ప్రథమ స్థానం

హైదరాబాద్, జనవరి 17— ఇక్కడ జరుగుతున్న అంతర్‌రాష్ట్ర జాతీయ అథ్లెటిక్ పోటీలలో నిన్న ముగ్గురు మహిళలు రెండు వరల్డ్ రికార్డులు నెల్కొల్పడం విశేషం.

పురుషులకు 4×100 మీటర్ల రిలే పరుగులో ఒలింపిక్ విజేత ఉషారాణి హైజంప్‌లో ఒకటి. కర్ణాటకకు చెందిన మేరీ వర్గీస్ 200 మీటర్ల పరుగులో ప్రథమురాలుగా నెగ్గారు.

ఇప్పటివరకు బంగారు పతకాలు గెల్చుకున్న జట్లలో మొదటి స్థానం పంజాబ్‌కు. ద్వితీయ స్థానం ఒరిస్సాకు లభించాయి.

ఎం. సి. సి. బాస్కెట్‌బాల్ పోటీలు

కోకోర్, జనవరి 17 — రేపటినుంచి ఇక్కడ జరుగనున్న వార్షిక ఎం. సి. సి. బాస్కెట్‌బాల్ పోటీలలో 13 పురుషులజట్లు, ఏడు మహిళల జట్లు పాల్గొననున్నాయి.

కోడిమియాలలో ఆటల పోటీలు

జనవరి 30 నుంచి ఏర్పాటు

కరీంనగర్, జనవరి 17— కరీంనగర్ నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యాన జరిగే జిల్లా రెవిన్యూ డివిజన్ స్థాయి ఆటల పోటీలు కోడిమియాల గ్రామంలో జనవరి 30 వ తేదీ నుంచి ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి రెండవ తేదీవరకు జరుగుతాయి.

పోటీలలో పాల్గొనదలచిన వారు వచ్చే 20 వ తేదీ లోపల కార్యదర్శి శ్రీ వి. లక్ష్మణరావు కోమటిపల్లి చిరునామాకు ఎంట్రీలు పంపవ సిందని జిల్లా పౌర సంబంధాల అధికారి తెలియజేశారు.

డేవిస్ కప్ రివర్స్ సింగిల్స్ పోటీలు

లక్నో, జనవరి 17— ఇక్కడ జరుగుతున్న డేవిస్‌కప్ మెయిన్స్ పోటీలలో రివర్స్ సింగిల్స్‌లో ఇండియా-న్యూజిలాండ్‌లు చెరి ఒక సెట్ గెలుచుకున్నాయి.

మొదటి సెట్ ఆనంద్ అమృతరాజ్ గెలువగా, రెండవ సెట్ జస్టిన్ పాలన్ గెలిచాడు.

అయితే, మొత్తం అయిదు సెట్లలో న్యూజిలాండ్ ఇండియాపై 3-1 ఆధిక్యత సంపాదించింది.

న్యూజిలాండ్ విజయం

తొలుత మంచం డేవిస్‌కప్ మెయిన్స్ పోటీలో న్యూజిలాండ్ విజయం సాధించింది.

బ్రిటన్‌కు విదేశీ వాణిజ్యంలో పెద్దలోటు

లండన్, జనవరి 17—బ్రిటన్‌కు 1974 సంవత్సరానికి మొదటిసారి 12 సంవత్సరాల్లో దాదాపు విదేశీ వాణిజ్యం లోటు నమోదయింది. ఇంతటి లోటు సంభవించడానికి పెట్రోలు ధరల పెరుగుదలే కారణం.

ఇండియాతో సహా 35 దేశాలకు 815 కోట్ల ఋణం

విదేశ మారకద్రవ్యం కొరత దృష్ట్యా ప్రపంచ ద్రవ్యనిధి సంస్థ చర్య

వాషింగ్టన్, జనవరి 17— పెట్టుబడిదారులను కలుగజేయడానికి ఉద్దేశించిన విదేశీమారక ద్రవ్యం కొరతను తీర్చడానికి ఉదార పద్ధతిలో ఋణ సదుపాయం కలుగజేయాలని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు చెందిన 20 దేశాల కార్యనిర్వాహక సంఘం నిర్ణయించింది.

పెట్రోల్ ధర పెరగడంవలన ఇబ్బందులను ఎదుర్కొంటున్న పేద దేశాలకు సహాయం చేయడానికి ఏర్పాట్లు చేశారు.

ఇండియా, బంగ్లాదేశ్, శ్రీలంకలతో సహా 35 దేశాలు దీనివల్ల లబ్ధి పొందుతాయి. ఈ దేశాలకు 2.5 శాతం వడ్డీతో ఋణాలు ఇవ్వబడ్డాయని విడ్డియాయి.

ఈ దేశాలకు 815 కోట్ల రూపాయల మేరకు ఋణసదుపాయం కలుగుతుంది.

అవసరమైతే ఈ మొత్తాన్ని ఈ సంవత్సరం పెంచవచ్చు.

సి.పి.ఐ. ఎత్తుగడ

ఇద్దరు కాంగ్రెసు ఎం.పి. ల హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 17— కాంగ్రెసులోని అతివాద శక్తులు ప్రగతిశీల శక్తులతోడ్పాటుతో ఇందిరా గాంధి ప్రభుత్వాన్ని కూల్చాలని, దాని స్థానే అభ్యుదయకరమైన ప్రభుత్వాన్ని స్థాపించడమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని క్విలన్‌లో కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. కుమారన్ చేసిన ప్రకటనను కాంగ్రెసు పార్టీ పత్రికలు గమనించాలని కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ వాలల్ కిరోర్, శ్రీ ఎం. పి. ఇక్బాల్ నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కమ్యూనిస్టుల ఆశయం ఏమిటో వెల్లడయినదని, దురదృష్టవశాత్తు కాంగ్రెసులో అధికారులమని చెప్పుకునేవారు కమ్యూనిస్టులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు.

సి. పి. ఐ. వలలో కాంగ్రెసువాదులు పడిపోరని విశ్వసిస్తున్నామని అన్నారు.

విపణివీథి

బంగారం, వండి ధరలు

బొంబాయి, జనవరి 17—

బంగారం స్టాండర్డ్	541.00
పెండి (.996)	1070.00
" (.916)	1055.00

మద్రాసు, జనవరి 17—

పెండి కిలో	1110.00
" పన్నెగాములు	11.20

అపరాలు

విజయవాడ, జనవరి 17—

మినుములు క్వింటాల్	171.00
పెసలు	188.00
శనగలు	200.00
కందులు	190.00
రాజమాలు	312.00

శ్రీ పుట్టగుంట శివరామకృష్ణారావు

చెరకు అభివృద్ధిమండలి చైర్మన్‌గా నియామకం

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

హైదరాబాద్, జనవరి 17— రాష్ట్ర చెరకు అభివృద్ధి మండలి అధ్యక్షులుగా శ్రీ పుట్టగుంట శివరామకృష్ణారావు నియమించబడ్డారు. ఈ మండలి మాజీ అధ్యక్షుడు అవినీతిలో చిక్కుకుంటుంది.

ఫ్యాక్టరీ యాజమాన్యం తరఫున శ్రీ ఇ. జగన్నాథరావు, శ్రీ ఆర్. రాజగోపాల్, చెరకు రైతుల తరఫున శ్రీ పొట్టు వీరారెడ్డి, శ్రీ దేవిరెడ్డి రామకృష్ణారెడ్డి ప్రతినిధులుగా వ్యవహరించారు.

విజయస్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

ఫ్యాక్టరీ : గంగూరు

సవరణ

తేది 17-1-1975 శుక్రవారము రోజున ఆనగా 16-1-1975న చేసిన సాయంత్రం మరియు ఉదయం "ఆంధ్రజ్యోతి" దినపత్రిక 3వ పేజీలో విజయ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీ, గంగూరు వారి ప్రకటనలో 6 వ పేరాలో "15 రోజుల లోపల అనగా 18-1-75" అని ప్రకటించబడినది. దానికి "15 రోజుల లోపల అనగా 18-1-74" అని గమనించవలెను.

నిర్యాణం

లేడు దాసరి నాగయ్యగారి కనిష్ఠ దాసరి వెంకట మస్తానురావు గారు తేది 9-1-75 గురువారం తెల్లవారుజామున స్వర్గస్థులైనారు. దినాన్ని తేది 19-1-75 న ఆదివారం నిర్వహించబడగలదు. ఇట్లు

కార్య : రేపటాయి.

సంతాపకులు : లక్ష్మి, కలిసిదాయి.

అల్లుడు : యం. వెంకటరత్నం, యం. సుబ్బారావు.

UPSC Advt No. 3

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS :

1. **One Suptd (Workshops), Pb Engg College, Chandigarh, Chandigarh Admn.** *(Post pmt, apptt on temp basis). (Resvd for SC, to be unresvd if no SC available).* Pay: Rs. 800-50-1300-50-1600. Age: 40 yrs & below. EQ: II Cl Deg in Mech Engg. 5 yrs exp in an Engg Workshop of repute.
2. **One Chief Trg Suptd, Inland Fisheries Trg Unit, Barrackpore.** *(Post pmt, apptt on temp basis).* Pay: Rs.700-40-900-EB-40-1100-50-1300. Age: 35 yrs & below. EQ: M.Sc. in Zoology. 3 yrs exp in Fisheries Res & Dev incl trg work in Fisheries or teaching exp.
3. **Four Asstt Dirs (Gr I) (Leather/ Footwear), SSIDO, Industry & Civil Supplies Min.** *(3 posts pmt, apptt on temp basis & 1 post (temp). (1 pmt post resvd for SC).* Pay: Rs.700-40-900-EB-40-1100-50-1300 (Revisd). Age: 35 yrs & below. EQ: I. For 3 posts: (i) Deg in Leather Tech. (ii) 3 yrs exp in respon capacity in tech orgn or Industrl concern of repute in Leather Tanning & finishing industry. II. For 1 post: (i) Dip in Footwear Tech. (ii) 5 yrs exp in respon capacity in tech orgn or Indstrl concern of repute in mnfctr of Footwear/Leather goods.
4. **Eight Executive Engrs (Civil), Genl Reserve Engr Force, Shipping & Transport Min.** *(Posts temp likely to continue indef). (5 posts resvd for SC, failing for ST & failing both unresvd). (3 posts resvd for ST, failing for SC and failing both unresvd).* Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: 30 yrs. Not relaxable for Govt servants. EQ: Deg in Civil Engg. 3 yrs exp (1 yr for those possessing post-grad qual) as Engr in Civil construction work, pref exp of construction of roads & bridges on projects involving use of earth moving equipments.
5. **One Public Health Dentist, D'tr of Health Services, Govt of Goa, Daman & Diu.** *(Post temp likely to continue indef & be made pmt eventually). (Resvd for SC).* Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-EB-1000-EB-40-1200. Age: 45 yrs. EQ: A Deg qual included in Part I or Part II of the Schedule to the Dentists Act, 1948 (Act XVI of 1948).
6. **One Dy Dir of Health Services, Delhi Admn.** *(Post temp likely to continue indef).* Pay: Rs. 600-40-1000-EB-50-1300 (Pre-revised) plus NPA @ 50% of pay subject to maximum of Rs. 600 - p.m. Age: 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad qual in Public Health), viz M.D. with Public Health, D Sc (Public Health), Dr. P.H., M.P.H., D.P.H., D.T.M. & H., L.P.H D.I.H. D.T.M. (iii) 3 yrs work in respon position connected with speciality for post-grad deg holders or 5 yrs work in respon position connected with speciality for post-grad dip holders.
7. **Two Chemists, Central Ground Water Board, Faridabad, Agri & Irrig Min.** *(Posts temp likely to continue indef).* Pay: Rs. 400-40-800-50-950 to be revised to Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: 35 yrs. EQ: M.Sc. in Chem. 5 yrs exp in Chemical analysis of water samples & interpretation of relevant data.
8. **One Sr Inv in Orgn of DG, Backward Classes Welfare, Home Affairs Min.** *(Post temp likely to continue indef).* Pay: Rs. 550-25-750-EB-30-900 (Revised). Age: 30 yrs. EQ: Master's deg in Social work, Econ, Sociology or Social Anthro with specialisation in res & stat, 2 yrs exp of participation in Surveys Res in field of Social Welfare, incl analysis of data & preparation of reports.
9. **Three Plng Asstts, Town & Country Plng Orgn, W&H Min.** *(Posts temp likely to continue indef).* Pay: Rs. 550-25-750-EB-30-900 (Revised). Age: 30 yrs. EQ: (i) Inter in Architecture. (ii) 2 yrs exp in Plng or Architectural Office in Design, Housing, Layouts, Plng Surveys, Cost Estimates, etc. Or (i) Dip (3 yrs) in Civil/Municipal Engg. (ii) Knowledge of Town Plng Building Byelaws, Zoning Regulations & Control, etc.
10. **One Lecturer in Botany, Jr Scale, Andaman & Nicobar Admn.** *(Post temp likely to continue on yr to yr basis & be made pmt in due course).* Pay: Rs. 300-25-600 (Pre-revised). Age: 30 yrs & below. EQ: II Cl Master's deg (with at least 50% marks) in Botany.
11. **One Audience Res Offcr, DG, AIR, New Delhi.** *(Post temp likely to continue indef). (Resvd for ST).* Pay: Rs. 530-30-830-35-900 to be revised to Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: 45 yrs. EQ: II Cl Deg pref with Sociology, Econ, Psychology, Anthro or Stat as a subject, 3 yrs exp of collection & analysis of social stat incl public opinion polls and or Social service res/mass Communication Res.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN UPSC OFFICE : 17.2.75 (3.3.75 for candidates abroad, Andaman & Nicobar & Lakshadweep).

★ The above gives abridged information of posts etc. For details and application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (23x10 cm) giving name of post, item & Advt No.
★ Age on 1.1.75 (age concession for displaced persons, SC, ST & Govt servants unless stated otherwise).
★ Qualifications relaxable at Commission's discretion.
★ Higher initial pay may be given according to qualifications.
★ Application Fee in Indian Postal Order for Rs. 8 (Rs. 2 for SC and ST); candidates abroad pay fee to Indian Embassy

ABBREVIATIONS : SC—Scheduled Castes; ST—Scheduled Tribes; Resvd—Reserved; EQ—Essential Qualifications.

Advp 560 (44)/74

శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్

"దేవుడు చేసిన పెళ్లి"

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత : ఎ. పూర్ణచంద్రరావు

దర్శకుడు : తాతినేని రామారావు

అశేష ప్రజాదరణను పురస్కరించుకొని 2వ వారం ఈ క్రింది థియేటర్‌లో కూడా ప్రదర్శించబడును.

విజయవాడ	—	లీలామహల్
నెల్లూరు	—	వెంకటేశ్వర
గుంటూరు	—	హరిహర మహల్

అంగోలా స్వాతంత్ర్యంపై ఒప్పందం: సమితి కార్యదర్శి వాల్డీమ్ హర్షం

న్యూయార్క్, జూన్ 17— అంగోలా స్వాతంత్ర్యంపై నిన్న ఒప్పందం ఆఫ్రికాలోని దక్షిణ ప్రాంతాలలోని సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందనే ఆశాభావాన్ని ఐక్యరాజ్యసమితి కార్యదర్శి కర్ట్‌వాల్డీమ్ వ్యక్తపరచారు.

వచ్చే నవంబర్‌లో అంగోలాకు స్వాతంత్ర్యం వస్తుందనే వార్త తనకు సంతోషం కలిగిస్తున్నదని అన్నారు.

ఈ సందర్భంలో ఆయన పోర్చుగీసు ప్రభుత్వాన్ని, అంగోలా నాయకులను అభినందించారు.

ఆఫ్రికాలో పోర్చుగీసు పాలన క్రింద వున్న వలసల విముక్తికి తుది గడువును నిర్ణయించినట్లు భావించవచ్చని అన్నారు.

శాంతియుతంగా అధికారం బదిలీ చేయడంతో ఆఫ్రికా దక్షిణ ప్రాంతంలో మిగిలిపోయిన ఇతర సమస్యలు కూడా పరిష్కారంకాగలవని ఆశిస్తున్నామని అన్నారు.

500 సంవత్సరాలుగా అంగోలాలో వున్న పోర్చుగీసు వలస పాలన అంతమయింది.

ఈ మేరకు ఒప్పందం ఖరారవడానికి దోహదంచేసిన వాతావరణం ఉభయదేశాల మధ్య చక్కని సంబంధాల అభివృద్ధికి తోడ్పడగలదనే ఆశాభావాన్ని ఆఫ్రికన్ నాయకులు వ్యక్తపరచారు.

యాజమాన్యం, కార్మికుల మధ్య సత్సంబంధాలు

లేబర్ ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో గోష్ఠి

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

హైదరాబాద్, జనవరి 17— స్థానిక లేబర్ ఫోరం, రోటరీ క్లబ్ సహకారంతో వచ్చే ఫిబ్రవరిలో "పారిశ్రామిక రంగంలో సత్సంబంధాలు" అన్న అంశంపై గోష్ఠి జరుపనున్న సందర్భంగా కార్మికులు, యాజమాన్యానికి మధ్య మంచి సంబంధాలు కొనసాగించే రెండు ప్రోపీలను ఇవ్వాలని నిర్ణయించింది. ఒకటి ఉత్తమ యాజమాన్యానికి, మరొకటి ఉత్తమ కార్మిక సంఘానికి ఇస్తారు. ఇది ఇండస్ట్రీలకు మాత్రమే వర్తిస్తుంది.

సందర్భానికి, అంతకు మించిన కార్మికులకు ఉద్యోగాలు కల్పించిన సంస్థలు, వాటిలో పనిచేసే కార్మిక సంఘాలు ఈ గోష్ఠిలో పాల్గొనవచ్చు.

ఈ సందర్భంగా ఒక ప్రశ్నావళిని ఇప్పటికే అటువంటి సంస్థలకు పంపించారు. దీనిని ఈ నెల 20 వ తేదీలోగా పూర్తిచేసి పంపాలి.

ఢిల్లీలో 'తీర్పు' ప్రీమియర్ షో

న్యూఢిల్లీ, జనవరి 17— శ్రీ యు. విశ్వేశ్వరరావు నిర్మించిన "తీర్పు" చలనచిత్రం ప్రీమియర్ షోకు మొన్న కేంద్ర హోంమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు హాజరయ్యారు. రాజధానిలో ఆంధ్రులు నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా ఈ ప్రీమియర్ షో ఏర్పాటుచేశారు.

వాంఛిత, ఆర్థిక వ్యత్యాసాలకు ఎవరు బాధ్యులన్నది ఈ చిత్రం ఇతివృత్తం.

ఈ రోజు....
మయూర్ తన జీవితంలో మొదటిసారి
నమపాళ్ళల్లో వున్న ఆరోగ్యమైన ఆహారం తీసుకున్నారు!

....మీరు మాత్రమే
ఇది సాధ్యం చేసుకోగలరు

మీరు మాత్రమే అనుకోండి : మీరు కొన్న 16 వ వర్మాజీ యొక్క ప్రతి పాకెట్ ఏదో ఒక రకంగా కొత్త పరిశ్రమ, పోషకాహారము లేనిచోట్ల పోషకాహారము కొరకు; ఏం చేయలేని వ్యక్తులు అనేకవిధాల సహాయపడుతుంది. భారత దేశంలో మీలాంటివారు లక్షలాదిమంది వున్నారు 16 వ వర్మాజీ మరియు 17 వ బ్యాంక్ డిపాజిట్ బదాబా గ్రామాలలో చేరటంద్వారా భవిష్యత్తు కొరకు మంచి పెట్టుబడి పెట్టబడేవారు... దేశ ఆర్థిక పరిస్థితి బలపరచడం చేయటం మానాలు... జి ఎస్. యు. వద్దాలు కోటాది దూపాయలు వివిధ పరిశ్రమలలో పెట్టుబడి పెడుతున్నారని చెప్పటానికి నేను మేము గర్వపడుతున్నాం. అంటే కొద్దిమంది ప్రజలు అయినా కొద్దిగా లేదికగా జీవించగలుగుతున్నారు వారంలో ప్రతిరోజూ కొద్దిగా మంచి ఆహారం తినగలుగుతున్నారు. మీరు రు 22/- లేక రు. 368/- లేదా రు. 500/- లేదా వాటికి ఎన్నిరెట్లైనా పెట్టుబడి పెట్టండి. మీ పేరపైనా లేదా మైనర్లు అయినా పరవాలేదు. మీ పిల్లల పేరైనా సరే, మీ భార్యపేర లేదా స్నేహితుల పేర పెట్టండి.

పబ్లిక్ మరియు మా యొక్క 12 00,000 సభ్యుల ప్రయోజనము కొరకు గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే జారీ చేయబడినది.

బ్యాంక్ మాదిరిగానే మేమూ భద్రత కలిగిన వారము

ఉచిత లిటరేచర్ కొరకు మాకు వ్రాయండి/సమీపమునోని ఏజెంట్లు/బ్రాంచీలను సంప్రతించాలి.

గుజరాత్
సేవింగ్
యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్
హెడ్, ఓ. 518, కల్బాదేవీరోడ్, ఎడ్వర్డు సినిమా తర్వాత
బొంబాయి-400002. టెలి : 310605 - 310533

ఘణిమాధవీ కంబైన్స్

వీరాభిమాని

ఈస్ట్‌మన్‌కలర్

గుంటూరు జిల్లా రత్నాపిక్చర్స్, చిత్తూరు జిల్లా సమరంగ పిక్చర్స్, పుంగనూరు, పీడీఎస్, సైదాంత్రీ సుధాఫిలిమ్స్, విజయవాడ
తైలిపిక్చర్స్, పాండురంగ ఎంటర్‌ప్రైజెస్, నుబ్బారావు.

లక్ష్మీ ఫిలింస్

Printed & Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao.